


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


**సూపర్-8కు భారత్**

-టీ20 ప్రపంచకప్‌లో పాక్‌పై ఘన విజయం




సంపుటి : 14 సంచిక : 48 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 16-02-2026 పేజీలు :12 వెల :03/-


## నేడు అమరావతికి బిల్ గేట్స్

●సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేశ్‌లతో భేటీ

**అమరావతి, గుంటూరు, ఫిబ్రవరి 15**



గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బిల్ గేట్స్ సోమవారం అమరావతికి వస్తున్నారు. సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో బిల్ గేట్స్ సమావేశమవుతారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రాజెక్టులను గేట్స్ బృందం పరిశీలించనుంది. ఉదయం పది గంటలకు బిల్ గేట్స్ బృందం సచివాలయం మొదటి బ్లాక్‌లోని ఆర్‌టీజీఎస్‌ను సందర్శించనుంది. ఆర్‌టీజీఎస్‌కు చేరుకుని వాట్సప్ ద్వారా మనమిత్ర పేరిట పౌరులకు అందిస్తున్న 800కు పైగా సేవలను గురించి తెలుసుకుంటారు. ప్రధానంగా ప్రకృతి వైపరీత్యాలపై ముందస్తుగా సమాచారం ఇవ్వడం ద్వారా ప్రాణ నష్టాన్ని ఎలా నివారిస్తున్నామో బిల్ గేట్స్‌కు లోకేశ్ వివరిస్తారు. ఇందుకు ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన తుఫానులు, వాటి ప్రభావంతో జరిగిన నష్టాలను నామమాత్రం చేయడం వంటి అంశాలను కూడా బిల్ గేట్స్ బృందానికి లోకేశ్ వివరించనున్నారు.

## మేం గెలిచిన ఒక్క సీటునూ లాక్కుంటారా

●ఇలాంటి రాజకీయాల వల్లే బీఆర్ఎస్ ఓడిపోయింది

●గిరిజనులకు ఇచ్చిన ఏ హామీనీ నెరవేర్చని రేవంత్

●తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



ఎన్నికల్లో తాము గెలిచిన ఒక్క మునిసిపాలిటీని కూడా ముఖ్యమంత్రి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. గతంలో ఏ పార్టీ అభ్యర్థి గెలిచినా బీఆర్ఎస్‌లో చేర్చుకుని వెగటు రాజకీయాలు చేశారని, ఇలా ప్రతిపక్షాలు ఉండకుండా చేసి ఆ పార్టీ అధికారం కోల్పోయిందని పేర్కొన్నారు. ఇప్పుడు అదే విధానాలను అవలంబిస్తున్న ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఆదివారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నో స్థానాలను దక్కించుకున్న సీఎం రేవంత్‌కు.. జాగృతి మద్దతుతో గెలిచిన వడ్డేపల్లి మునిసిపాలిటీ కూడా కావాల్సి వచ్చిందా..? అని ప్రశ్నించారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



పోతురాజుబాబు ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు. చిత్రంలో ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు స్పీకర్ అయ్యన్నపాత్రుడు కల్యాణపులోవలో పోతురాజుబాబు దర్శనం. ఆలయంలో ప్రత్యేక పూజలు దైవదర్శనంతో మానసిక ఒత్తిడి తగ్గుతుందని, తద్వారా మనశ్శాంతి లభిస్తుందని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్‌తో కలిసి ఆదివారం మండలంలోని కల్యాణపులోవ వచ్చి పోతురాజుబాబు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రశాంతమైన వాతావరణంలో పోతురాజుబాబు, పెద్దింటమ్మవార్లను దర్శించుకోవడం చాలా ఆనందంగా వుందన్నారు.

## అమెరికాతో రాజీకి సిద్ధమైన ఇరాన్



అమెరికాతో రాజీకి ఇరాన్ సుముఖంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దిశగా ఇరాన్ విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రి మాజిద్ తఖ్త్ రవంచీ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం బంతి అమెరికన్ల కోర్టులో ఉందని కామెంట్ చేశారు. ఒప్పందానికి తాము సిద్ధమేనన్న విషయాన్ని అమెరికా రుజువు చేసుకోవాలని అన్నారు. డీల్ విషయంలో అమెరికా నిబద్ధతతో ఉంటే రాజీకి దారి ఏర్పడుతుందని వ్యాఖ్యానించారు. ఆంక్షల ఎత్తివేతపై చర్చకు అమెరికా సిద్ధమైతే అణుకార్యకలాపాలపై పరిమితులకు తాము సిద్ధమేనని వ్యాఖ్యానించారు. డీల్ విషయంలో ఇరాన్ సాచివేత ధోరణి అవలంబిస్తోందని అమెరికా ఆరోపిస్తున్న తరుణంలో మంత్రి కామెంట్స్‌కు ప్రాధాన్యం ఏర్పడింది.

## పసిడి మళ్లీ పైకి

ఇటీవల భారీగా దిగివచ్చిన పసిడి ధర మళ్లీ పైకి ఎగబాకింది. శనివారం కూడా పది గ్రాములపై దాదాపు రెండు వేల రూపాయలు పెరిగింది. ఈ రోజు ఉదయం 11 గంటల సమయానికి హైదరాబాద్ నగరంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,970 పెరిగి.. రూ.1,57,750కి చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1800 పెరిగి.. రూ.1,44,600కి చేరింది. అలాగే 18 క్యారెట్ల పది గ్రాముల ధరపై రూ.1470 పెరిగి.

## చైనా పర్యటనకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఏడాది ఏప్రిల్‌లో చైనా లో పర్యటించనున్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ను కలుసుకోనున్నారు. ఈ విషయాన్ని మీడియాకు ట్రంప్ తెలిపారు. అయితే ఏ తేదీల్లో చైనాలో పర్యటించేది వెల్లడించలేదు. ఏప్రిల్‌లో చైనా వెళ్తానని, జిన్‌పింగ్ సైతం ఈ ఏడాది చివర్లో వైట్‌హౌస్‌కు వస్తారని, జిన్‌పింగ్‌తో భేటీకి ఎదురు చూస్తున్నామని చెప్పారు. జిన్‌పింగ్‌తో తనకు, తనతో జిన్‌పింగ్‌కు మంచి సంబంధాలున్నాయని చెప్పారు. 90 నిమిషాల ఫోన్ కాల్.. ఈనెల 4న ట్రంప్-జిన్‌పింగ్ మధ్య 90 నిమిషాల పాటు ఫోన్ సంభాషణలు జరిగాయి. ప్రధానంగా వాణిజ్యం అంశాలపై సంభాషణలు జరిగాయని, ఇరాన్, ఉక్రెయిన్ వంటి అంతర్జాతీయ అంశాలపై ప్రస్తావన జరగలేదని ట్రంప్ తెలిపారు.

## ఇండిగో 1,000 మంది పైలట్‌ల నియామకం



**న్యూఢిల్లీ :** దేశంలోనే అతిపెద్ద బడ్జెట్ విమానయాన సంస్థ ఇండిగో భారీ స్థాయిలో నియామకాలు చేపట్టనుందని తెలుస్తోంది. దీనిలో భాగంగా 1,000 మందికి పైగా పైలట్‌లను విధుల్లోకి తీసుకోనుంది. గత డిసెంబర్‌లో ఈ బడ్జెట్ ఎయిర్‌లైన్స్ దిగ్గజం భారీ అంతరాయాలను, పైలట్‌ల సంక్షోభాన్ని ఎదుర్కొన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఆ సమయంలో కేవలం ఏడు రోజుల వ్యవధిలోనే 5,000 కంటే ఎక్కువ విమానాలను రద్దు చేసింది. ఈ కొత్త నియామకాలలో ట్రైనీ ఫస్ట్ ఆఫీసర్లు, సీనియర్ ఫస్ట్ ఆఫీసర్లు, కమాండర్లు ఉంటారని రిపోర్టులు వస్తున్నాయి. తమ నెట్‌వర్క్‌లో అత్యధికంగా వాడే ఎయిర్‌బస్ ఎ320 విమానాలపై అనుభవం లేని దరఖాస్తుదారులను కూడా తీసుకోవడానికి సంస్థ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## టమాటా ధర పతనం



మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్‌కు ఆదివారం రైతులు భారీ మొత్తంలో టమాటాలు తీసుకువచ్చారు. దీంతో ధర ఒక్కసారిగా పడిపోయింది. ఇక్కడ మార్కెట్‌కు సోమవారం సెలవు కావడంతో ఆదివారం రైతులు అధిక మొత్తంలో కూరగాయలు తీసుకువస్తుంటారు. టమాటా క్రేట్లతో కొనుగోలుదారుల కోసం ఎదురుచూస్తున్న రైతులు. దేవరపల్లి మార్కెట్‌లో 25 కిలోలు రూ. 250వరకు కూరగాయలదీ ఇదే పరిస్థితి. మహాశివరాత్రి కావడంతో అరకొరగా వచ్చిన వ్యాపారులు. కొనుగోలుదారుల కోసం నిరీక్షించిన రైతులు. మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్‌కు ఆదివారం రైతులు భారీ మొత్తంలో టమాటాలు తీసుకువచ్చారు. దీంతో ధర ఒక్కసారిగా పడిపోయింది. ఇక్కడ మార్కెట్‌కు సోమవారం సెలవు కావడంతో ఆదివారం రైతులు అధిక మొత్తంలో కూరగాయలు తీసుకువస్తుంటారు.

## రష్యాలో వాట్సాప్‌పై నిషేధం



రష్యాలో వాట్సప్‌పై పుతిన్ ప్రభుత్వం నిషేధం విధించింది. దేశ చట్టాలను అమలు చేయనందుకు ఈ చర్య తీసుకున్నామని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి డిమిత్రీ పెస్కోవ్ తెలిపారు. వాట్సాప్ మాతృ సంస్థ అయిన మెటా మొండివైఖరిని వీడి చర్చలకు వస్తే పునరుద్ధరించే అవకాశం ఉందని చెప్పారు. ఉగ్రవాద కార్యకలాపాలు, బెదిరింపు చర్యలకు వాట్సాప్ వేదికగా మారడంతో నిషేధం విధించినట్లు అధికారవర్గాలు తెలిపాయి. ప్రత్యామ్నాయంగా మ్యాక్స్‌ను ఉపయోగించుకునే అవకాశం ఉంది. దీనిపై వాట్సాప్ స్పందిస్తూ ప్రభుత్వ రుద్దడానికే తమపై నిషేధం విధించినట్లు ఆరోపించింది.

## ఇన్ఫోసిస్ ఉద్యోగులకు 85 శాతం బోనస్



**న్యూఢిల్లీ :** ప్రముఖ టెక్ కంపెనీ ఇన్ఫోసిస్ తమ ఉద్యోగులకు భారీ బోనస్‌ను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికానికి గాను ఇన్ఫోసిస్ సగటున 85 శాతం పనితీరు బోనస్ చెల్లించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కారణంగా ఐటీ సర్వీసెస్ పనుల్లో ఆటోమేషన్ పెరిగి ఉద్యోగాలకు ముప్పు వాటిల్లుతుందనే ఆందోళనల మధ్య, టెక్నాలజీ స్టాక్స్ ఒత్తిడిలో ఉన్న సమయంలో ఈ నిర్ణయం ఉద్యోగుల నైతిక ధైర్యాన్ని పెంచుతుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. వ్యక్తిగత బోనస్ చెల్లింపుల తేడాల్లో 75 శాతం నుండి 100 శాతం మధ్య ఉన్నాయని ఉద్యోగులు తెలిపారు.

పల్లె వెలుగు

సోమవారం 16/02/2026

## స్టేట్ లెవెల్‌లో సత్యసాయి విద్యార్థుల విజయం

**నంద్యాల పల్లెవెలుగు ఫిబ్రవరి 15:-**



అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన సత్యసాయి విద్యార్థి సత్యసాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థినులు విశ్వం ఎడ్యుటేక్ ఆధ్వర్యంలో శనివారం రోజున విజయవాడలోని మన కళ్యాణ వేదికలో నిర్వహించినటువంటి అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో వేదిక్ మ్యాథ్ వాల్యూమ్ – 1 విభాగం నందు ఎస్ కార్తీక్ అనే విద్యార్థి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడం జరిగింది వేదిక్ మ్యాథ్ వాల్యూమ్ – 2 విభాగంలో కే లక్ష్మీ ప్రణీత స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించడం జరిగింది అబాకస్ సీనియర్ లెవెల్ – 1 విభాగంలో సి ఉదయ్ కిరణ్ అనే విద్యార్థి స్టేట్ 4 ర్యాంక్ సాధించడం జరిగింది అబాకస్ సీనియర్ లెవెల్ – 1 విభాగంలో విజువైలేజేషన్ విభాగం నందు ఎస్ సమీర్ కన్సలేషన్ బహుమతి సాధించడం జరిగింది విద్యార్థులు సాధించినటువంటి ఈ ఘన విజయాలపై పాఠశాల కరస్పాండెంట్ రామిరెడ్డి మరియు మేనేజింగ్ డైరెక్టర్ మణికంఠ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు మరియు అందుకు సహకరించినటువంటి ఉపాధ్యాయులను ఘనంగా అభినందించడం జరిగింది భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరడం జరిగింది.

## నంద్యాల సీమలో వెలసిన దివ్యధామం

**-నవనందుల కొలువు -భక్తి ముక్తి సోపానం**

**నంద్యాల బ్యూరో. ఫిబ్రవరి 15. (పల్లె వెలుగు ):**




1. ప్రథమ నందిలి: శ్యామ్ కాల్వ గట్టున కొలువుదీరిన ఆదిదేవుడు. విజయనగర వైభవానికి సాక్షీభూతుడు. కాశీ కేదారేశ్వరుడే ఇక్కడ లింగరూపుడు. దర్శించినంతనే పుణ్యఫలాల ప్రదాత ఈ దేవుడు! 2. నాగ నందిలి:నంద్యాలలో వెలసిన రక్షకుడు భారీ ఆంజనేయుని అండన ఉన్న నందీశ్వరుడు సర్ప రూపాల నీడన వెలిగే నాగలింగడు భక్తుల కష్టాల తీర్చే కరుణామయుడు! 3. సోమ నందిలి: చంద్రుడే ప్రతిష్టించిన అమృత లింగం. నంది మండల తోవన వెలిసిన శివ రూపం సోమ నందీశ్వరుని దర్శనం మనఃశాంతికి మూలం జన్మ ధన్యం చేసే పరమేశ్వరుని ధామం! 4. శివా నంది: కడమల కాల్వ పచ్చని ఒడిలో ప్రకృతి సుందరం,.చాళుక్యుల శిల్పకళా వైభవం అనన్య సామాన్యం శివనందీశ్వరుడు, పార్వతీ మాతల కరుణా వీక్షణం వీరభద్రుని తోడై నిలిచే ఈ క్షేత్రం సర్వమంగళకరం! 5. విష్ణు నందిలి: నల్లమల అడవుల మధ్యన ఏకాంత మందిరం. హరిహరాదుల కలయికకు ఇదొక సంకేతం. విష్ణుమూర్తే ప్రతిష్టించిన ఈ లింగ రూపం. ప్రకృతి ఒడిలో పరవశించే భక్తజన హృదయం! 6. సూర్య నందిలి: భాస్కరుడు తపమాచరించి నిలిపిన శివలింగం నందన మహారాజు నిర్మించిన చారిత్రక క్షేత్రం సూర్యకిరణాల వెలుగులో మెరిసే నందీశ్వరుడు ఆదిత్యుని సాక్షిగా కొలువున్న లోక రక్షకుడు! 7. గరుడ నంది:లి మహానంది ముంగిట కొలువైన పురాతన ధామం వైనతేయుడు ప్రతిష్టించిన దివ్య లింగం గరుడ నందీశ్వరుని రూపం అతి పవిత్రం. సకల పాపహరణం.. ఈ స్వామి దర్శనం! 8. వినాయక నంది: గణనాథుడే స్వయంగా ప్రతిష్టించిన ఈశ్వరుడు. మహానందికి ఈశాన్యాన వెలిసిన దైవం. నాగపడగల ఛత్రం కింద పరమశివుని వైభవం. వినాయక నంది దర్శనం – పూర్వజన్మల పుణ్యఫలం!
9. మహా నంది: నవనందుల మకుటాయమానం.. ఈ మహానంది జీవనదుల నీటి బుగ్గలతో మురిసే మహానంది శిలాదుని తపస్సు పండిన నంది జన్మస్థలం స్వయంభూ లింగమై వెలిసిన సాంబశివుని కైలాసం! కొప్పుల ప్రసాద్ నంద్యాల.

## దేవాలయానికి మైక్ సెట్ విరాళం

**విరాళం అందించిన మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్.**



**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు శివరాత్రి పవిత్ర దినం అయిన సందర్భంగా ఆదోని మండలంలోని బైజిగేరి గ్రామంలో వెలసిన శ్రీ మాతా గంగా భవాని దేవాలయం కు మైక్ సెట్ విరాళంగా ఆ దేవాలయం కు ఇవ్వడం జరిగినది.స్థానిక నాయకుడు మాజీ శాసనసభలు శ్రీ ప్రకాష్ జైన్ వారి ఆధ్వర్యంలో ఈ మైక్ సెట్ దేవాలయంనకు ఈరోజు ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో మలేకర్ శ్రీనివాస్, మరియు పత్రికా విలేకరు సీనియర్ భూమి ఈరన్న, మరియు ఆ దేవాలయం సంబంధించిన గంగపుత్రులు సుమారు 50 మంది దాకా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# మహా శివరాత్రి నాడు శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్న శివస్వాములు,భక్తులు ఓంకార నాదంతో మారుమొగుతున్న శ్రీగిరులు

**పల్లె వెలుగు శ్రీశైలం...**

నంద్యాల జిల్లా శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలు కొనసాగుతున్నాయి ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం పెద్దఎత్తున శివస్వాములు సాధారణ భక్తులు అధికసంఖ్యలో క్షేత్రానికి తరలివస్తున్నారు ఉదయం నుండే శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానికి క్యూలైన్లలో భక్తులు,శివస్వాములు బారులు దీరారు అయితే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేసింది, ఉచిత,శీఘ్ర,అతి శీఘ్ర క్యూలైన్ల ద్వారా



భక్తులు దర్శనానికి అనుమతిస్తున్నారు శివదీక్షా భక్తులకు మాత్రం ప్రత్యేకంగా చంద్రవతి కళ్యాణ మండపం నుంచి క్యూలైన్ ఏర్పాటు చేయడమైనది అని దేవస్థానం ఈ.వో శ్రీనివాసరావు,శివరాత్రి ఫెస్టివల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు క్యూలైన్లలో వేచిఉన్న భక్తులు



అల్పాహారం, మంచినీరు, బిస్కెట్లు,అందజేస్తున్నారు భక్తుల రద్దీతో ఆలయ క్యూలైన్లన్నీ కొక్కిరిసాయి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు ఆలయ ఈ.వో శ్రీనివాసరావు ఎప్పటికప్పుడు



పర్యవేక్షిస్తున్నారు భక్తుల రద్దీతో ఉచిత దర్శనానికి 4 గంటల సమయం,శీఘ్ర దర్శనా నికి గంట సమయం పడుతుంది భక్తుల రద్దీతో ఆలయ ప్రధాన వీధులన్నీ కళకళలాడుతున్నాయి దీనితో క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలా సందడి నెలకొంది.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

**-నంద్యాలలో ఘనంగా "ప్రజా దర్బార్".**
**-అర్జీలను స్వయంగా స్వీకరించి, అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి ఫరూక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఫరూక్



ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి వద్ద నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. సమస్యల తీవ్రతను బట్టి అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి, జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ "ప్రజల చెంతకే పాలనను తీసుకురావాలన్నది మన ప్రభుత్వ సంకల్పం అని. ప్రజా సమస్యల పరిష్కారంలో



అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదన్నారు. అర్జీదారులకు సత్వర న్యాయం జరిగేలా చూడటమే మా ప్రాధాన్యత అన్నారు. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం మరియు తెలుగుదేశం పార్టీ పక్షాన నిరంతరం అందుబాటులో ఉంటాం" అని హామీ ఇచ్చారు.

## ఆదోని పుణ్యక్షేత్రాలలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**-విశేష పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని నియోజకవర్గంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. వివిధ దేవాలయ కమిటీ



సభ్యుల పిలుపు మేరకు, శివ స్వాముల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రముఖులు పాల్గొన్నారు. ఆదోని సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు శాంత మల్లేశ్వరి దేవాలయం, జమ్మలింగేశ్వర స్వామి దేవాలయం మరియు శ్రీ శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివరాత్రి శు



భవేళ స్వామివార్ల దర్శనం చేసుకుని, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. మహా పూజా కార్యక్రమంలోపాల్గొన్న ప్రముఖులు. మున్సిపల్ కమిషనర్, ఆదోని టౌన్ ప్రెసిడెంట్ బి. తిమ్మప్ప, మండల సెక్రెటరీ రంగన్న, కృష్ణారెడ్డి, వెంకటప్ప చౌదరి మరియు ఇతర నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ కాళికాంబ చంద్రశేఖర దేవస్థానం నూతన చైర్మన్‌గా బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య



**మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి కృతజ్ఞతలు తెలిపిన ధర్మకర్తల మండలి సభ్యులు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళికాంబ చంద్రశేఖర దేవస్థానం నూతన పాలక మండలి చైర్మన్‌గా బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలక మండలి సభ్యులతో



కలిసి ఆయన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని నంద్యాల మంత్రి క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. తమపై నమ్మకంతో దేవస్థాన అభివృద్ధికి బాధ్యతలు అప్పగించినందుకు మంత్రి ఫరూక్ కి, టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ కి ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య, సభ్యులు వసుంధర



దేవి, శివపురం సుబ్రమణ్యం, 12 వార్డ్ కౌన్సిలర్ కండె శ్యాంసుందర్ లాల్,తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త, అడ్వకేట్ గంగిశెట్టి రాజేష్, కుంచపు రమణ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల అభివృద్ధియే కూటమి ప్రభుత్వ ధ్యేయం







-సీసీ రోడ్డును పరిశీలించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
నంద్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఆదివారం నాడు నంద్యాల స్థానిక శ్రీనివాస్ సెంటర్ నుండి సంజీవనగర్ గేట్ వరకు నూతనంగా నిర్మిస్తున్న సి.సి. రోడ్డు పనులను మంత్రి ఫరూక్ స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతను తనిఖీ చేసి, అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రహదారి నిర్మాణంలో ఎక్కడా నాణ్యత లోపించకూడదని, ప్రజలకు సుదీర్ఘకాలం ఉపయోగపడేలా పటిష్టంగా నిర్మించాలన్నారు . శ్రీనివాస్ సెంటర్ – సంజీవనగర్ గేట్ మార్గం ఎంతో కీలకమైనదని, ఈ సి.సి. రోడ్డు పూర్తి కావడంతో వాహనదారుల ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని, నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, 19 వార్డ్ టీడీపీ ఇంచార్జి షేక్ మొహమ్మద్ రఫీ (మున్నా), చంద్ర రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కాంట్రాక్టర్ పబ్బతి వేణు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్య.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీరాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పర్యటన విజయవంత ము చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ, ఇఛార్జీ & టౌన్ అధ్యక్షుడు దాసరి చింతలయ్య నంద్యాల ఇంచార్జ్ పుల్లయ్య, 18-02-26న ఉదయం 10గంటలకు గోసుపాడు మండలము, కాండ్లపల్లె గ్రామము నందు రచ్చబండ జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో షర్మిల రెడ్డి మరియు నంద్యాల డి సి సి, ఏఐసిసి, మెంబర్ లక్ష్మీ నరసింహ యాదవ్, మద్దిలేటి, మొదలగు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ 2004సంవత్సరం లో అనంతపురం జిల్లా బండ్ల మెట్ట ప్రాంతంలో మహాత్మ గాంధీ గ్రామీణ పథకము ఆనాటి ప్రధాని డాక్టర్ మన్ మోహన్ సింగ్ , సోనియా గాంధీ ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగతవైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిన విషయమే . ఇప్పుడు ఉన్న కేంద్రప్రభుత్వం ఈ పనికి ఆహారపథకాని రద్దు చేసి గాంధీ నీ చంపిన గాడ్సే పేరు మార్చినందుకు నిరసన గా ఈనెల రెండ తేదీన అదే బండ్ల పల్లె గ్రామము నుండి నిరసన కార్యక్రమంలో భాగంగా కామినేని పల్లె గ్రామంలో రచ్చబండ కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చాకలి పుల్లయ్య , పట్టణ ఉపాధ్యక్షులు హమీదు, అబ్రహం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సికిందర్ భట్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర న్యాయ మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్‌కు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య నాయకులు





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని ఆర్యవైశ్య న్యాయవాదుల సంఘం కన్వీనర్ గంగిశెట్టి రాజేశ్వరరావు మరియు మహానంది తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుంచపు రమణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా గంగిశెట్టి రాజేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా న్యాయవాద వృత్తిలో ఉన్న మిత్రులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు . మంత్రి ఫరూక్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, న్యాయశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని . ఈ పండుగ రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శివుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని కోరుకుంటున్నాను అన్నారు .ప్రభుత్వం తరపున న్యాయశాఖ ద్వారా సామాన్యులకు వేగంగా న్యాయం అందేలా, అలాగే మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఆర్యవైశ్య న్యాయవాదుల సంఘం మరియు పార్టీ నాయకులు చూపిస్తున్న ఈ అభిమానం సంతోషదాయకం అని పేర్కొన్నారు.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ముస్లిం మైనార్టీ నాయకుల ఘన సన్మానం

-బడ్జెట్‌లో మైనార్టీలకు పెద్దపీట





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌లో ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం రూ. 6090 కోట్లు భారీగా నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, నంద్యాలలో ముస్లిం మైనార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం నంద్యాల టౌన్ 19 వ వార్డు టీడీపీ ఇంచార్జి షేక్ మొహమ్మద్ రఫీ (మున్నా) ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు భారీ ఎత్తున నంద్యాలలో ఉన్న మంత్రి కార్యాలయానికి చేరుకొని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా షేక్ మొహమ్మద్ రఫీ (మున్నా) మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మైనార్టీల అభివృద్ధి కోసం రూ. 6090 కోట్లు కేటాయించడం ముఖ్యమంత్రి చంద్రబాబు కి, మంత్రి ఫరూక్ కి మైనార్టీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు. సన్మానం స్వీకరించిన అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ నిధులతో మైనార్టీ యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మరియు మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ ముస్లిం మైనార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నెల 16న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

అర్జీలు లో నమోదు చేసుకోవచ్చు

సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
ఈ నెల 16న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో ద్వారా కూడా సమర్పించవచ్చున్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## మత సామరస్యానికి వేదికగా ఉరుసు ఉత్సవాలు

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.



**ఆదోని (పల్లె వెలుగు):**
ఆదోని హజ్రత్ తల్వరీ తానేషా ఖాద్రీ దర్గా & కొండాపురం హజ్రత్ సలామతి పీర్ ఉరుసులో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు పీఠాధిపతుల ఆశీస్సులు, అల్లాహ్ కృపతో ఉమాపతి నాయుడు భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆరీఫ్ భాషా, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, మరియు ఇతర నాయకులు చాంద్ భాషా, క్రిష్ణ రెడ్డి, మోహన్, ఖాసీం హుస్సేన్, రంగన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో కర్నూలు జిల్లాకు తీవ్ర అన్యాయం



సిపిఎం పార్టీ నాయకులు ఆదోని.

**ఆదోని (పల్లె వెలుగు):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కర్నూలు జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగింది. రాష్ట్ర బడ్జెట్లో పత్తాలేని జిల్లా ప్రాజెక్టులు, కేటాయింపులు చేసిన వాటికి అంతంత మాత్రమేనిధులు, హైకోర్టు బెంచ్, ఆదోని మెడికల్ కళాశాల, కర్నూలు జిజిహెచ్ లాంటి వాటికి ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం తీవ్ర అన్యాయమని జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు, సీనియర్ నాయకులు ఈరన్న తెలిపారు. ఆదోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా శ్రీనివాస్ భవన్ సర్కిల్ నందు సిపిఎం పట్టణ మండల, కార్యదర్శిలు లక్ష్మన్న, లింగన్న ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం నాయకులు వెంకటేశు లు, ఈరన్న వీరు మాట్లాడుతూ బడ్జెట్లో జిల్లాకు మళ్ళీ మొండిచేయి చూపారు దీనికి కూటమి ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని వారు తెలిపారు. బడ్జెట్లో జిల్లాకు ఎటువంటి ప్రత్యేక బడ్జెట్ కేటాయించలేదని వారు అన్నారు. ప్రాజెక్టుల నిర్వహణ కోసం కేవలం రూ 479 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని వారు గుర్తు చేశారు. అభివృద్ధి కోసం గానీ, కర్నూలు జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం గానీ, పరిశ్రమల కోసం ప్రత్యేక నిధులు కానీ, ఎక్కడ బడ్జెట్లో లేకపోవడం కూటమి ప్రభుత్వం జిల్లాకు నిర్లక్ష్యం చేస్తూ వచ్చిందని వారు తెలిపారు. జిల్లా ప్రజలు చాలా ఆశతో ఈసారైనా సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం కోసం నిధులు కేటాయించి వలసలు నివారిస్తారని ఆశించిన ప్రజల ఆశలు అడియాశలు అయ్యాయని వారు తెలిపారు. కర్నూలు జిల్లాలో కూటమి ప్రభుత్వానికి మంచి మెజార్టీ ఇచ్చినప్పటికీ ఈ ప్రాంతాన్ని విస్మరించడం సరైనది కాదని వారు తెలిపారు. ప్రధానంగా ఆదోని మెడికల్ కళాశాల ఉసే లేదని వారు తెలిపారు. సవరణ చేస్తూ కర్నూలు జిల్లాకు నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోపాల్ తిప్పన్న, వీరారెడ్డి, వీరేష్, వెంకటేష్,నాగరాజు, తిక్కప్ప, నాగేంద్ర, కృష్ణమూర్తి, వీరేష్, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆత్మీయ ఫౌండేషన్ సహాయం

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల అగ్నిప్రమాదంతో సర్వం కోల్పోయిన రమేష్,లక్ష్మీదేవి దంపతులకు ఆత్మీయ ఫౌండేషన్ అండగా నిలిచారు. ఆదివారం ఆత్మీయ ఫౌండేషన్ అధ్యక్షురాలు స్వాతి వారి కుటుంబ సభ్యుల జన్మదిన వేడుకలు సందర్భంగా రూ.12 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. ఇంటితో పాటు, సామాను, బట్టలు కాలిపోయి ఇబ్బందుల్లో ఉన్న బాధితులకు పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం అందించాలన్నారు.ఈ అగ్ని ప్రమాదం పై స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు జి .నరసింహ, ఎం రవికిష్ణ, గడ్డం ఈశ్వరయ్య ఆమె దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మోరు ధారావాహికను ప్రతి ఒక్కరూ ఆదరించాలి



**మహానంది,పల్లె వెలుగు**

ఈటీవీలో ప్రసారమయ్యే అమ్మోరు ధారావాహికను ప్రతి ఒక్కరూ ప్రేమతో భక్తితో ఆదరించి ఆశీర్వదించాలని అమ్మోరు పాత్రధారిని హీరోయిన్ నేత్ర జాదవ్ విజ్ఞప్తి చేశారు. శనివారం మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని గంగా కామేశ్వరీదేవి సహిత మహా నందీశ్వరస్వామివార్లను అమ్మోరు ధారావాహిక హీరో రోహిత్ సాహ్ని , విలన్ కల్కి రాజా, హీరోయిన్ చరిష్మా నటీనటులు దర్శించుకున్నారు. అనంతరం రమణ కళ్యాణ మండపంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. మల్లెమాల ఎంటర్టైన్మెంట్స్ ఆధ్వర్యంలో వస్తున్న ఈ ధారావాహికను ప్రతి ఒక్కరి ఇంటి ఆడపడుచు లాగా ఆదరిస్తారన్న నమ్మకం ఉందన్నారు. గ్రామదేవత రూపంలో ప్రతి ఇంటికి ప్రతి సోమవారం నుంచి శనివారం వరకు రాత్రి 7:30 వరకు వస్తుందన్నారు. ఇందులో "దుష్ట శిక్షణ ఖడ్గముగాబిశిష్ట రక్షణ కవచంగా" ఉంటుందన్నారు. పెద్ద బాధ్యతతో నటీనటులు తమ ప్రాణం పోసి నటించినట్లు వివరించారు. దర్శకత్వం రాము ఆధ్వర్యంలో నిర్మించిన అమ్మోరు ధారావాహికలో భవాని క్యారెక్టర్ లో వచ్చే అమ్మోరిని మరీ మరీ ఆదరించాలని కోరారు. స్క్రీన్ ప్లే రచయిత ప్రజా ప్రభాకర్, మాటల రచయిత సూర్య, కథ మల్లెమాల ఎంటర్టైన్మెంట్స్, మ్యూజిక్ డైరెక్టర్ ఎన్వికె మల్లి క్, ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈటీవీ చీఫ్ మేనేజర్ మూర్తి, న్యూస్ కోఆర్డినేటర్ అమర్, ఈటీవీ ప్రోగ్రాం ప్రొడ్యూసర్ సాయి మనోహర్, మల్లెమాల క్రియేటివ్ అండ్ ఆపరేషన్ హెడ్ కీర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లయకారుడైన శివుని రాత్రి "శివరాత్రి" కళ్యాణవేడుకలు

**దొర్నిపాడు ఫిబ్రవరి 15 పల్లె వెలుగు న్యూస్**





దొర్నిపాడు మండలంలోనిఅన్ని గ్రామాలలో ఉన్న శివాలయాల్లో లయకారుడైన శివునిరాత్రిని,శివరాత్రి పండుగగ భక్తులు ప్రజలు ఘనంగా శివపార్వతుల కళ్యాణ వేడుకలను జరుపుకుంటారనిపురోహితులు లక్ష్మీ నరసింహ శర్మ తెలిపారు, మండల కేంద్రమైనదొర్నిపాడు సిద్దేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయనతెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని,"శివరాత్రి" అంటే శివుని యొక్క రాత్రి అని అర్థం అందుకే ఈ రాత్రిని పండుగగా శివునికళ్యాణాన్ని రాత్రిపూటచేస్తారన్నారు,సృష్టి స్థితి లయకారులలో ఒకరైన శివపార్వతుల కళ్యాణ వేడుక పండుగకు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని లింగోద్భావ కాలంలో జరిగే శివాభిషేకం ,కళ్యాణ వేడుకలు చూసి జన్మ తరింప చేసుకోవాలని ఆయన అన్నారు, ఆదివారం రాత్రి జరిగే కళ్యాణ వేడుక కు హాజరయ్యేభక్తాదులకు తీర్థ ప్రసాదాలతో పాటు ,అల్పాహారం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయునిలో వసతి గృహ నిర్మాణమునకు 2.11 లక్షలు విరాళం

**-ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా పాణ్యం.**





ప్రముఖ శైవక్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న అతిథి వసతి గృహ నిర్మాణమునకు రూ" 2 లక్షల 11వేల 116/- లు ఆదివారం భక్తులు విరాళంగా సమర్పించినట్లు ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. బనగానపల్లె పట్టణం మంగళవరం వీధికి చెందిన అయిత చిన్న నాగరాజు లక్ష్మీ సరస్వతి ల కుమారుడు సురేంద్రబాబు లావణ్య కుటుంబ సభ్యులు 1లక్ష 11వేల 116/- లు, అదేవిధంగా నంద్యాల పట్టణం సంజీవ నగర్ కు చెందిన మద్దాల యుగంధర్ ఉమా దంపతుల కుమారుడు కుమార్తె గోవింద తులసీలు 1లక్ష విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ మర్యాదలతో శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి చిత్రపటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ శర్మ, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, దాతల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వయసును గెలిచిన భక్తి: 20 లీటర్ల నీటి బిందెతో కొండెక్కిన వృద్ధుడు

**పల్లె వెలుగు -డోన్**



మహాశివరాత్రి పర్వదినం వేళ భక్తికి వయసు అడ్డంకి కాదని నిరూపించారు డోన్ పట్టణానికి చెందిన ఓ వృద్ధుడు డోన్ పట్టణం కొండపేటకు చెందిన దస్తగిరి (65) తన అచంచలమైన భక్తిని చాటుకుని స్థానికులను అబ్బురపరిచారు. శివరాత్రి సందర్భంగా పట్టణంలోని ఆంజనేయ స్వామి కొండపై ఉన్న ఆలయానికి దస్తగిరి కాలినడకన బయలుదేరారు. కేవలం దర్శనం కోసమే కాకుండా, స్వామివారి అభిషేకం కోసం 20 లీటర్ల నీటి బిందెను తన భుజాన మోసుకుంటూ కొండపైకి చేరుకున్నారు. ఈ వయసులో అంత బరువును మోస్తూ నిటారైన కొండ మార్గంలో ఆయన ప్రయాణించిన తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. లోక కల్యాణం కోసం ప్రార్థన కొండపైకి చేరుకున్న అనంతరం దస్తగిరి ఆ నీటితో గడస్తంభానికి, స్వామివారికి భక్తిశ్రద్ధలతో అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "డోన్ ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ దేవుడిని ప్రార్థించాను. భక్తితో చేసే పనిలో అలసట తెలియదు" అని పేర్కొన్నారు. స్థానికుల ప్రశంసలు 65 ఏళ్ల వయసులోనూ యువకులకు దీటుగా కొండపైకి నీటిని మోసుకెళ్లిన దస్తగిరి నిబద్ధతను చూసి భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనలోని దైవచింతన, పట్టుదల నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు.

# 2026 స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్ డి పి ఐ జిల్లా కమిటీ

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**





ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో రాబోయే 2026 స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నంద్యాల లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశం పార్టీ అభ్యర్థులు, బాధ్యులు మరియు కార్యకర్తలకు మార్గదర్శకంగా నిలిచేలా ప్రణాళికాబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎస్. మొహమ్మద్ మణిహారం అధ్యక్షతన జరిగింది. సమావేశానికి రాష్ట్ర మరియు జిల్లా స్థాయి ప్రముఖ నాయకులు హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ముఖ్య అతిథులుగా జహీర్ అబ్బాస్, స్టేట్ సెక్రటరీ మొహమ్మద్ తహేర్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అడ్వకేట్ హుస్సేన్ పీరాన్, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాజ్ హుస్సేన్ పాల్గొన్నారు. నాయకులు తమ ప్రసంగాలలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైనవని, ప్రజలకు నేరుగా సేవ చేసే వేదిక ఇదేనని పేర్కొన్నారు. అభ్యర్థులు ప్రజల సమస్యలను లోతుగా అర్థం చేసుకుని పారదర్శకత, నైతికత, బాధ్యత మరియు సేవాభావంతో పనిచేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, నియమాలు, ఎన్నికల నడవడి నియమావళి, ప్రచార విధానం, ప్రజలతో అనుసంధానం, మరియు ప్రజాసేవకు కట్టుబాటు వంటి అంశాలపై సమగ్రంగా మార్గనిర్దేశనం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి వార్డు, ప్రతి పంచాయతీ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, యువతను రాజకీయాల్లో భాగస్వామ్యం చేయాలని, సామాజిక న్యాయం మరియు అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకం పొందడం అభ్యర్థుల ప్రధాన బాధ్యత అని, ప్రజల సమస్యల పరిష్కారమే విజయానికి మూలమని వారు పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు పార్టీ నినాదాలు "ఆకలి నుండి స్వేచ్ఛ" మరియు "భయం నుండి స్వేచ్ఛ" సాకారం చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగి, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు మరియు అభ్యర్థులు హాజరయ్యారు.

# నారాయణ పాఠశాలలో మహాశివరాత్రి వేడుకలు







**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు స్థానిక నారాయణ పాఠశాలలో, ఈరోజు మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి పాఠశాల ఏజీఎం అయినటువంటి రమేష్ కుమార్ అధ్యక్షతన, ప్రిన్సిపాల్ లక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా మహా శివరాత్రి జరుపుకున్నారు. ఈ కార్యక్ర మానికి రమేష్ కుమార్ మహాశివరాత్రి పరమశివునికి అత్యంత ప్రీతికరమైన పవిత్ర రాత్రి, ఇది చీకటిపై వెలుగుకు, అజ్ఞానంపై జ్ఞానానికి ప్రతీక. ఈ రోజు ఉపవాసం, జాగరణ, శివలింగాభిషేకం (బిల్వపత్రాలతో) చేయడం వల్ల పాపాలు నశించి, శివానుగ్రహం, ఆత్మశాంతి కలుగుతాయని నమ్మకం. శివనామస్మరణతో భక్తిశ్రద్ధలతో శివయ్యను ఆరాధించి, మనసును ధర్మమార్గంలో నిలిపే మహోన్నత పర్వదినం అని తెలిపారు మరియు హై స్కూల్ జ్ సి శ్రీహరి రెడ్డి & ఈ చంప్స్ కో ఆర్డినేటర్స్ ప్రియాంక మరియు ఈ కిడ్స్ కో ఆర్డినేటర్ జయిబా ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ అయినటువంటి లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ శివరాత్రి అంటే శివుని రాత్రి అని అర్థం. శివ తత్వం అంటే మహాశూన్యం, అనంతత్వం మరియు విశ్వ చైతన్యానికి ప్రతిరూపం. మాఘ బహుళ చతుర్దశి నాడు, సూర్యోదయానికి ముందు, శివుడు లింగరూపంలో ఆవిర్భవించిన రోజుగా దీనిని జరుపుకుంటారని తెలిపారు శ్రీ హరి మాట్లాడుతూ ఈ పవిత్రమైన రోజున శివుని ఆశీస్సులు, మన జీవితాల్లో కొత్త ఆరంభాలకు, ఆత్మబలానికి, మానసిక ప్రశాంతతకు మార్గదర్శకం కావాలని కోరుకుందాం. ఈ కార్యక్రమములోఉపాధ్యని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని జయప్రదం చేసారు.



# “అంతా నా ఇష్టం“ అంటున్న ఈవో









## దర్శనాలపై అధికారుల నిర్లక్ష్యం

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల తోపాటు బ్రహ్మోత్సవాలు ప్రత్యేక అంగరంగ వైభవంగా జరుగుతూ ఉంటాయి . లక్షలాదిగా భక్తులు మహానందికి తరలివచ్చి దైవదర్శనం చేసుకుని పూజలు నిర్వహిస్తూ స్వామి కృపకు పాత్రులవుతూ ఉంటారు. శివ భక్తులు సైతం వేలాదిగా తరలివచ్చి స్వామి సేవలో తరిస్తూ ఉంటారు. ఈసారి మాత్రం మహానందిలో భక్తులకు దైవదర్శనాల విషయంలో చేదు అనుభవాలు ఎదురవుతూ ఉన్నాయి. శివ కేశవులకు నిలయమైన మహానంది ఆలయంలో భక్తులకు సీతారాముల స్వామి వారి దర్శనం కరువైంది. దీంతో భక్తులు దేవాదాయ శాఖ అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర దర్శనం అనంతరం రామాలయానికి వెళ్లి దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తువు ఉంది. అయితే ఎన్నడూ లేని విధంగా భక్తుల రద్దీ పేరుతో ఆంక్షలు విధించి సీతారాముల వారి దర్శనానికి భక్తులకు ఆటంకం కలిగించడం తో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏకంగా రామాలయానికే తాళాలు వేసిన విషయం తెలుసుకున్న భక్తులు దేవాదాయ శాఖ అధికారులపై నిప్పులు చెరుగుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకొని వెళితే “అంతా నా ఇష్టం“ నేను చెప్పిందే జరగాలంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం చర్చకు దారితీస్తూ ఉంది. భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించాల్సిన ఈవో, పై విధంగా సమాధానం ఇవ్వడాన్ని భక్తులు తప్పుపడుతున్నారు. భక్తులకు అసౌకర్యం కలిగించిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పై జిల్లా దేవాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. జాగారం జరగకముందే భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో విఫలమైన అధికారులు మరో మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాలకు సరియైన సౌకర్యాలు కల్పిస్తారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

# కురువంశ నిత్యాన్న దాన సత్రం అభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

**గడివేముల పల్లవెలుగు**

కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు.....అఖిల భారత కురువంశ నిత్యాన్న దాన సత్రం అభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం ఉన్న 56 గదులను 100 గదుల నిర్మాణం కోసం కావాల్సిన అనుమతుల విషయం లో పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ బస్థిపాటి నాగరాజు తెలిపారు.శివరాత్రి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆదివారం శ్రీశైలం చేరుకున్నారు. దర్శనం తర్వాత ఆయన కురువ సంఘ సత్రం చేరుకున్నారు. కురువ సంఘం సత్రం తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని సందర్శించి 4 వ రోజు అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు.సత్రం లోని సదుపాయాలు చూసి సంతోషం వ్యక్తం చేశారు.గత 4 రోజుల నుండి రోజుకు దాదాపు 8,000 మందికి పైగా ఉచిత భోజనం అందిస్తున్న విషయం తెలిసి ఆశ్చర్య పోయారు.అన్నదాన కార్ర్యమాన్ని ఇదేవిధంగా కొనసాగించాలని ఆయన కోరారు.తర్వాత సత్రం ఆవరణ లో ఆంధ్ర,తెలంగాణ నుండి వచ్చిన భక్తులను ఉద్దేశించి ఎంపీ మాట్లాడారు. కర్నూలు జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. కురువ సంఘం అభివృద్ధికి



పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ తెలిపారు. కురువలు సమాజంలో అన్ని విధాల అభివృద్ధి చెందాలని కోరారు.ముఖ్యంగా మీరు మీ పిల్లల ఉన్నతి కోసం మంచి చదువులు చదివించాలని కోరారు .ప్రభుత్వ సహకారంతో ఎలాంటి పనులు కావాలన్న నేను దగ్గర ఉండి చేపిస్తానన్నారు. గతంలో కూడా కర్నూలు జిల్లా పరిధిలోనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో రైతుల సమస్యల పరిష్కారం కోసం గుడిసె శివన్న నన్ను కర్నూలు లో కలవడం జరిగింది. ప్రజా సమస్యలు ఉంటే సంఘాల ప్రతినిధులు తెలుపాలన్నారు.వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రస్తుత ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్రం అధ్యక్షులుఎం. కె.రంగస్వామి, సభ్యులు గుడిసె శివన్న కూడా మాట్లాడారు. వీరు ఎంపీ గారి సహకారం కోరడం తో ఆయన పై విధంగా హామీ ఇచ్చారు.నిత్యాన్న దానం కోసం వస్తువులు సేకరించినారని ఎమ్మిగనూరు కు చెందిన అంపయ్య, ఉరుకుందు,వీరన్న లను అభినందించి, ఎంపీ నాగరాజు సత్కరించారు. అదే విధంగా గత 4 రోజుల నుండి అన్నదానం కోసం వంటలు చేసి భక్తులకు,సరఫరా చేసి పూర్తి సేవలు అందించిన పర్ల గ్రామానికి చెందిన,మహానంది,మల్లికార్జున,నాగన్న, రాముడు,జయరాముడు, చిన్న బుడ్డన్న, గోపాల్,రామకృష్ణ, తో పాటు సేవలందించిన వారిని అభినందించి సత్కరించారు.అటు తర్వాత కర్నూలు జిల్లా కురువసంఘం, శ్రీశైల కురువ సత్రం కమిటీ తరుపున ఎంపీ నాగరాజు ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో వీరితో పాటుగా కురువ సంఘం జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు కూడా పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమం లో సత్రం ప్రెసిడెంట్ ఎం. కె.రంగ స్వామి,సభ్యులు గుడిసె శివన్నతో పాటు,ప్రధానకార్యదర్శి అల్లూరు వెంకటేశ్వర్లు,కోశాధికారి వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,మహేష్,ఉప కార్యదర్శి ప్రసాద్, సభ్యులు నాగన్న,నాగశేషులు,శివ,బీరప్ప,తో పాటు, ఆఫీసు సిబ్బంది హరికృష్ణ తిమ్మయ్య,సుబ్బయ్య, ఉభయ రాష్ట్రాల భక్తులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాలలో వైద్య సౌకర్యాలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 15 :**

మహాశివరాత్రి సందర్భంగా పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులు అనారోగ్యాలకు గురికాకుండా ఉండేందుకు వైద్యశాఖ సేవలను అందించేందుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. గుండ్ల బ్రహ్మేశ్వరం పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు దిగువ మెట్ట వద్ద నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దినేష్ కుమార్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు, మార్కాపురం,శెట్టిపల్లి తో పాటు నారాయణపురం, చిన్నదేవలాపురం ప్రాంతాల నుండి కాలినడకన వచ్చే భక్తులకు అనారోగ్యాలకు గురి కాకుండా ఉండేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కాలినడకన వచ్చే భక్తులు బొబ్బలకు గురి



అవుతుంటారని ఎండల కారణంగా భక్తులు వాంతులు ఆయాసం వంటి రుగ్మతలకు గురవుతారు కాబట్టి ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యగా శిబిరాలను ఏర్పాటు చేశారు. ఓంకార పుణ్యక్షేత్రంలో నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హేమంత సమీరతో పాటు ఎంఎల్ఓ లు,ఆరోగ్య కార్యకర్తలతో పాటు ఆశా కార్యకర్తలు కూడా ఆరోగ్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఓంకార పుణ్యక్షేత్రంలో చిన్న పిల్లలకు సంబంధించి వైద్యాధికారి సుధాకర్ సేవలందించేందుకుగాను ప్రత్యేకంగా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గ నియా ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది సేవలు అందించేందుకు పుణ్యక్షేత్రాలలో శిబిరాలను ఏర్పాటు చేశారు.

# శివాలయాల వద్ద పటిష్ట భద్రత–కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని అన్ని శివాలయాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.ఎస్పీ ఆదేశాలతో పోలీసు అధికారులు శివాలయాల వద్ద పట్టిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టారు.భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని దేవాలయాల వద్ద పోలీసుల బందోబస్తు , పటిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టారు. శివరాత్రి జాగరణ సందర్భంగా శైవ క్షేత్రాల వద్ద భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలని, అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు గమనించిన వెంటనే సమీప పోలీసులకు గాని లేదా డయల్ 112 లేదా డయల్ 100 కు గాని కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు.





# భక్తులతో ఓంకారం కిటకిట

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 15:**



భక్త జన సందోహం మధ్య ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓంకారం భక్తులతో కిటికీటలాడిపోయింది. మహాశివరాత్రి సందర్భంగా ఓంకార పుణ్యక్షేత్రాన్ని చేరుకునేందుకు బండి ఆత్మకూరు మండలం తో పాటు నంద్యాల ఆత్మకూరు కర్నూలు జిల్లాలతో పాటు ఇతర జిల్లాల ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా పుణ్యక్షేత్రానికి తరలివచ్చారు. ఉత్సవ విగ్రహాలు పుణ్యక్షేత్రానికి చేరుకునే ముందు బండి ఆత్మకూరులో శనివారం రాత్రి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. గ్రామోత్సవం అనంతరం ఉత్సవ విగ్రహాలు సింగవరం సోమవారం పల్లె గ్రామాల మీదుగా ఓంకార పుణ్యక్షేత్రానికి చేరుకున్నాయి. జాగారం కంటే ముందే భక్తులు పుణ్యక్షేత్రానికి చేరుకొని స్వామి దర్శనం కొరకు క్యూలు కట్టారు. రాత్రి జాగారానికి దోమలతో సహవాసం చేయాల్సి వస్తుందని చాలామంది భక్తులు ముందుగానే దైవ దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం చేస్తున్నారు. భక్తులు ఓంకార పుణ్యక్షేత్రానికి చేరుకునేందుకు నంద్యాల ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేకంగా బస్సులను నడుపుతున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పుణ్యక్షేత్రానికి వస్తూ ఉండటంతో బస్సుల నిర్వహణ కూడా కష్టసాధ్యంగా మారింది.

# పుణ్యక్షేత్రాలలో వైద్య శిబిరాలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 15 :**



మహాశివరాత్రి సందర్భంగా పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులు అనారోగ్యాలకు గురికాకుండా ఉండేందుకు వైద్యశాఖ సేవలను అందించేందుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. గుండ్ల బ్రహ్మేశ్వరం పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు దిగువ మెట్ట వద్ద నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దినేష్ కుమార్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు, మార్కాపురం,శెట్టిపల్లి తో పాటు నారాయణపురం, చిన్నదేవలాపురం ప్రాంతాల నుండి కాలినడకన వచ్చే భక్తులకు అనారోగ్యాలకు గురి కాకుండా ఉండేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కాలినడకన వచ్చే భక్తులు బొబ్బలకు గురి అవుతుంటారని ఎండల కారణంగా భక్తులు వాంతులు ఆయాసం వంటి రుగ్మతలకు గురవుతారు కాబట్టి ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యగా శిబిరాలను ఏర్పాటు చేశారు. ఓంకార పుణ్యక్షేత్రంలో నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హేమంత సమీరతో పాటు ఎంఎల్ఓ లు,ఆరోగ్య కార్యకర్తలతో పాటు ఆశా కార్యకర్తలు కూడా ఆరోగ్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఓంకార పుణ్యక్షేత్రంలో చిన్న పిల్లలకు సంబంధించి వైద్యాధికారి సుధాకర్ సేవలందించేందుకుగాను ప్రత్యేకంగా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గ నియా ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది సేవలు అందించేందుకు పుణ్యక్షేత్రాలలో శిబిరాలను ఏర్పాటు చేశారు.

# సోమవారం నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం ‘ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగావెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

**నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.**





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ ,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## రోడ్డు విస్తరణలో ప్రజా ఆస్తి రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

**80 ఫీట్లకు బదులుగా 60 ఫీట్ల వెడల్పుతో రోడ్డు వేయాలి.**

**తెలంగాణ వాచ్ డాగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న**



**కేసముద్రం, ఫిబ్రవరి 15**

కేసముద్రం మున్సిపాలిటీలో కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు హర్షణీయమని, అయితే ప్రజల ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వం పునరాలోచన చేయాలని తెలంగాణ వాచ్ డాగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న ప్రభుత్వాన్ని కోరారు. పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి గాంధీ సెంటర్ మీదుగా బైపాస్ రోడ్డు వరకు, అలాగే పూలే విగ్రహం నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా అమీనాపురం వరకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న నేపథ్యంలో రోడ్డు వెడల్పును 80 ఫీట్లకు బదులుగా 60 ఫీట్లకే పరిమితం చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా మధ్యలో ఏర్పాటు చేసే డివైడర్ వెడల్పును కూడా తగ్గించి మూడు ఫీట్ల పరిమితిలోనే నిర్మించాలని సూచించారు. ఈ నిర్ణయం వల్ల అనేక దుకాణాలు, ఇళ్లు కూల్చివేతలకు గురికాకుండా రోడ్డు విస్తరణ పనులను అమలు చేసే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఉప్పరపల్లి రోడ్డు, మార్కెట్ రోడ్డు ప్రాంతాల్లో ప్రజల ఆస్తి నష్టం తక్కువగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే నూతన పాలకవర్గం ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించి ప్రజలకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని చిట్యాల వీరన్న విజ్ఞప్తి చేశారు.

## మిత్రుడి వైద్య ఖర్చులకు 10వేల ఆర్థిక సహాయం



**కేసముద్రం, ఫిబ్రవరి 15**

అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిత్రుడికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేసి ఆదర్శంగా నిలిచారు కల్వల గ్రామానికి చెందిన యువకులు. కల్వల గ్రామానికి చెందిన కందిపాటి జానయ్య కుమారుడు రాము కిడ్నీ సంబంధిత వ్యాధితో హైదరాబాదులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చేరి చికిత్స తీసుకుంటున్నాడు. మిత్రుడి అనారోగ్య విషయం తెలిసిన రాముతో పదవ తరగతి మిత్రులు డోనికెని యుగేందర్, కే.వెంకటేష్, ఎం.కౌండిన్య, ఎన్.యాకన్న, హరీష్, కోడి నరేష్, కిషన్, బొడ్డు వెంకటేష్, గొడ్డేటి వెంకటేష్, లింగాల ముఖేష్ పరామర్శించి అత్యవసర చికిత్స కోసం రూ.10వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పేదరికానికి చెందిన రాము వైద్య ఖర్చులకు ప్రతి ఒక్కరూ సహారించాలని పిలుపునిచ్చారు.

## మున్సిపల్ ఎన్నికల్లో వరదలా నల్లధనం

**పల్లె వెలుగు ఫిబ్రవరి 15**

సర్పంచ్, మున్సిపాలిటీ ఎన్నికల్లో నల్లధనం వరదలా పారిందని, మన ప్రజాస్వామ్య వ్యవస్థ రోజురోజుకూ కుప్పకూలిపోతున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ ఆదేవన వ్యక్తంచేశారు. మున్సిపల్ ఎన్నికల్లో వరదలా నల్లధనం. ఇది ప్రజాస్వామ్య మనుగడకు పెనుముప్పు. మొయినాబాద్‌లో ఒక్కో ఓటుకు 70వేలు పంపిణీ. గెలిచిన అభ్యర్థుల ఖర్చులపై ఆడిట్ నిర్వహించాలి ఎన్నికల సంఘానికి దాసోజు శ్రవణ్ ఫిర్యాదు లేఖ. హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): సర్పంచ్, మున్సిపాలిటీ ఎన్నికల్లో నల్లధనం వరదలా పారిందని, మన ప్రజాస్వామ్య వ్యవస్థ రోజురోజుకూ కుప్పకూలిపోతున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ ఆదేవన వ్యక్తంచేశారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తెలియని లింకులు, ఫ్రీ ఆఫర్ల పేరుతో వచ్చే సందేశాలు నమ్మవద్దు...**

**ఫేక్ లింకుల ద్వారా సైబర్ మోసాలు.**

**క్రికెట్ మ్యాచ్‌ల లైవ్ స్ట్రీమింగ్ పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేక్ లింకులు పంపుతారు... జాగ్రత్త!**

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :** ఇటీవల కాలంలో ఫేక్ లింకులు పంపించి సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌ల సందర్భంగా లైవ్ స్ట్రీమింగ్ చూడాలని ఆసక్తి ఉన్న ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ఫేక్ లింకులు పంపిస్తున్నట్లు , సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, టెలిగ్రామ్ ఛానెల్స్ మరియు ఇతర వెబ్‌సైట్ల ద్వారా వంటి పేర్లతో లింకులు పంపించి, వాటిని క్లిక్ చేయగానే బ్యాంకు వివరాలు, ఇ్యూలు సేకరించి డబ్బులు దోచుకుంటున్నారు. ఇలాంటి లింకులను క్లిక్ చేయడం వల్ల మొబైల్‌లో మాల్వేర్ ఇన్‌స్టాల్ అయ్యే ప్రమాదం కూడా ఉంది.(దీని ద్వారా వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు దొంగిలించే అవకాశం ఉంది.అధికారిక ప్రసార మాధ్యమాలు మరియు చట్టబద్ధమైన యాప్‌లను మాత్రమే వినియోగించాలి. తెలియని లింకులు, ఫ్రీ ఆఫర్ల పేరుతో వచ్చే సందేశాలు నమ్మవద్దని హెచ్చరించారు.బ్యాంక్ అప్‌డేట్,పార్సిల్ డెలివరీ, రివార్డు పాయింట్లు, లోన్ ఆఫర్లు,విద్యుత్ బిల్లు చెల్లింపు వంటి పేర్లతో మొబైల్ సందేశాలు , వాట్సాప్, ఈ మెయిల్ ద్వారా లింకులు పంపించి, వాటిని క్లిక్ చేయగానే వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఇ్యూలను సేకరించి డబ్బులు దోచుకుంటున్నారు. జిల్లా ప్రజలు ఇటువంటి ఫేక్ లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయకూడదని, ఎవరితోనూ పంచుకోవద్దని కర్నూలు ఎస్పీ సూచించారు. లి అధికారిక వెబ్‌సైట్లు మరియు యాప్‌ల ద్వారానే లావాదేవీలు చేయాలని, తెలియని నంబర్ల నుండి వచ్చే కాల్స్, మెసేజెస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా



మోసానికి గురైనట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేయాలి లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలి. సైబర్ నేరం జరిగిన వెంటనే సమాచారం అందించినట్లయితే సైబర్ నేరగాళ్ల ఖాతాలకు డబ్బులు వెళ్ళకుండా బాధితుల డబ్బులు నిలుపుదల చేసే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండి సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తమ కుటుంబ సభ్యులకు, పరిచయస్తులకు అవగాహన కల్పించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# భక్తులతో కళకళలాడిన మహానంది పుణ్యక్షేత్రం










**-మయూర,నంది వాహనంపై విహరించిన మహానందీశ్వరుడు**

**మహానంది, పల్లె వెలుగు**

ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాదిమంది భక్తులు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జాగారం రోజున ఉదయం నుంచి రాత్రి నిర్విరామంగా భక్తుల రద్దీ కొనసాగింది. వేల సంఖ్యలో భక్తులు తరలి రావడంతో క్షేత్ర పరిసరాలన్నీ కిటకిటలాడాయి. ఆలయంలోని పుష్కరణ కోనేరులలో పుణ్యస్నాలను ఆచరించి గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి సిబ్బందిని అప్రమత్తం చేస్తూ విధులు నిర్వహించారు. నంద్యాల ఏ ఎస్ పి జావలి, ఆర్డీవో విశ్వనాథ్, ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి క్షేత్రంలోని పరిసరాలను పరిశీలిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ విధులు నిర్వహించారు. భక్తులకు మెరుగైన సేవలు అందించాలని ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. అయినప్పటికీ రద్దీ కారణంగా భక్తులు చిన్నపాటి ఇబ్బందులకు గురయ్యారు. క్షేత్రానికి వచ్చిన భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో మెడికల్ క్యాంపులు, నిత్యాన్నదాన ప్రసాద కౌంటర్లు, మజ్జిగ, త్రాగునీరు ఏర్పాట్లు దాతల సహాయంతో ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం మయూర వాహనం పైన గ్రామోత్సవం నిర్వహించారు. స్వామి అమ్మవార్లను ప్రత్యేక అలంకరణలో మయూర వాహనం పైన కొలువు తీర్చి మాడవీధులలో భక్తుల ఓంకార నాదాలతో గ్రామోత్సవం నిర్వహించారు. నంది వాహనంపై గ్రామోత్సవం.. మహానంది క్షేత్రంలో ఆదివారం రాత్రి శ్రీ మహానందీశ్వర సహిత కామేశ్వరి దేవి అమ్మవార్లను ప్రత్యేక అలంకరణలో నంది వాహనంపై కొలువు తీర్చి, ప్రత్యేక పూజలు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయంలోని మాడవీధులలో వేలాదిమంది భక్తుల ఓంకార నాథునులతో అత్యంత వైభవంగా స్వామి వారి గ్రామోత్సవం జరిగింది. మహాశివరాత్రి జాగరణ చేయటానికి పలు ప్రాంతాల నుంచి ప్రజలు వేలాది సంఖ్యలో క్షేత్రానికి తరలివచ్చారు. జాగరణ చేస్తున్న భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసర ప్రాంతాల్లో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు కూచిపూడి, భరతనాట్యం,చెక్కభజన, కోలాటం, భక్తి ప్రవచనాలు ఏర్పాటు చేశారు. జాగరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అర్ధరాత్రి సమయంలో శ్రీ మహానందీశ్వర స్వామి వారి లింగోద్భవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితులు వేదమంత్రాలతో ఏకాదశి రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు. భక్తుల కొరకు ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేసి దర్శన సౌకర్యాన్ని కల్పించారు.

# గురుజాల రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న











**బుట్టా శివ నీలకంఠ**

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 15**

నందవరం మండలం గురజాలలో వెలిసిన శ్రీశ్రీశ్రీ గురుజాల రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో 15-02-2025 తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.మహాశివరాత్రి వేడుకలతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదినం ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించే పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు.సమాజంలో సానుకూల మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ ధార్మిక విలువలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల అధ్యక్షుడు శివారెడ్డి గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరుపాక్షి రెడ్డి, గురజాల సర్పంచ్ వీరస్వామి,ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్, నియోజవర్గ యూత్ అధ్యక్షులు నజీర్ అహ్మద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యు కొమ్ము రాజశేఖర్, ఎమ్మిగనూరు మండల యూత్ అధ్యక్షులు బసిరెడ్డి, గురజాల కురవ వీరేష్,జిల్లా హస్తకళల అధ్యక్షులు చేనేత మల్లి, ఎమ్మిగనూరు మండలం కార్యదర్శి తిమ్మాపురం బజారి, సొగనూరు ప్రతాప్ గౌడ్, మిట్ట సోమాపురం సర్పంచ్ నరసింహులు,5 వ వార్డ్ ఇంచార్జ్ ఇబ్రహీం,8 వ వార్డ్ ఎల్లప్ప ,కోటేకల్ పాపన్న,మాచ్ మాన్ దొడ్డి పోస్ట్ శీను, గురూజాల ఈశ్వర్ రెడ్డి తోక వీరేష్, రాముడు,రాఘవేంద్ర,ఈరన్న, నరసింహులు, కార్యకర్తలు, భక్తాలు తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని

## ఎర్రకోట గ్రామంలోని శివాలయంలో

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 15**

అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.(ఈ పవిత్ర వేడుకల్లో వై యస్ ఆర్ కాంగ్రేస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ,మరియు రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి పాల్గొని శివయ్యకు ప్రత్యేక దూప, దీప, నైవేద్యాలతో పూజలు సమర్పించారు. శివాలయం వద్ద ఉదయం నుంచే భక్తుల రాకపోకలు కొనసాగగా, ఆలయం ఆవరణం పూలతో, దీపాలతో అలంకరించబడి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది పండితుల మంత్రోచ్చారణల మధ్య అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, నాయకులు స్వయంగా పాల్గొని భక్తులతో కలిసి శివనామస్మరణ చేశారు. ఈ





సందర్భంగా వారు నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం భక్తి, నియమం, ఆత్మశుద్ధికి ప్రతీక అని, పరమశివుని ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి, అభివృద్ధి కలగాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. శివయ్య కరుణ కటాక్షం నియోజకవర్గంపై ఎల్లప్పుడూ నిలవాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , గ్రామ పెద్దలు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో శివయ్యను దర్శించుకున్నారు ఆలయం అంతటా భజనలు, హరహర మహాదేవ నినాదాలతో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసింది.

# సిద్ధవరం శివాలయం పవిత్ర పుణ్యక్షేత్రం శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి

**పోరుమామిళ్ల ఫిబ్రవరి 15**

పోరుమామిళ్ల మండలం సిద్ధవరం గ్రామపంచాయతీలోని శివాలయాన్ని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి సతీమణి సురేఖతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ, పూర్వకాలంలో సిద్ధులు తపస్సు చేసిన పవిత్ర పుణ్యక్షేత్రమిది అని తెలిపారు. మునులు ఇక్కడ శివలింగాన్ని ప్రతిష్టించారని, కొండపై కోనేరును ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఎంత కరువు వచ్చినా ఈ కోనేరులో నీరు ఉండటం ఈ క్షేత్ర ప్రత్యేకతగా ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. చాలా సంవత్సరాలుగా ఈ ఆలయం అభివృద్ధి చెందుతూ



వస్తోందని, శివాలయం, పార్వతి అమ్మవారి గుడి, ఆంజనేయస్వామి గుడి ఉన్నాయని తెలిపారు. మెయిన్ రోడ్డు నుంచి ఆలయం వరకు రెండు కిలోమీటర్ల మట్టి రోడ్డును గతంలో నిర్మించారని, ప్రస్తుతం తారు రోడ్డు నిర్మాణం జరిగితే దూర ప్రాంతాల నుంచి భక్తులు మరింతగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో, అలాగే మహాశివరాత్రి పండుగ రోజున వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని చెప్పారు. ఇక్కడికి వచ్చే భక్తుల కోరికలు నెరవేరుతాయని స్థానిక ప్రజల నమ్మకం అని తెలిపారు. పండుగ రోజుల్లో వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. స్థానిక నాయకులు, ప్రజల సహకారంతో ఆలయ అభివృద్ధి కొనసాగుతోందని, ప్రభుత్వ సహకారం కూడా లభిస్తే ఈ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు మంచి సౌకర్యాలు కల్పించవచ్చని నాగార్జున్ రెడ్డి తెలిపారు.

# సాగు చేస్తున్న భూమి కంపెనీకి రోడ్డున పడే పరిస్థితిలో రైతులు

## సోలార్ ప్రాజెక్ట్ కేటాయింపుతో భూమి కోల్పోతున్న రైతులు

**పోరుమామిళ్ల ఫిబ్రవరి 14**

పోరుమామిళ్ల మండలం చెర్లోపల్లి పొలం సర్వే నంబర్ 676 పరిధిలోని భూముల విషయంలో తీవ్రమైన వివాదం నెలకొంది. ఈ సర్వే నంబర్‌లో మొత్తం 183 ఎకరాల భూమి ఉండగా, ఇందులో 1611,1612,1613, 1615/2 సర్వే నంబర్లలో 15 మందికి పట్టాలు, డీపారాలు, ఆన్లైన్ రికార్డులు కలవని రైతులు తెలిపారు. అయితే ఇప్పటివరకు ఈ భూమికి సంబంధించి సబ్‌డివిజన్ జరగలేదని వెల్లడించారు. సబ్‌డివిజన్ కోసం అప్పట్లో అధికారులకు వినతిపత్రం కూడా సమర్పించినట్లు పేర్కొన్నారు. ఇదే సర్వే నంబర్‌పై అనగా 1615/2 నంబర్‌తో మిలటరీ పట్టాలు ఫోర్జరీ చేసి, పాస్‌బుక్స్, డీపారాలు సృష్టించుకున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని అప్పటి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, కలెక్టర్ స్పందించి "డిస్ప్యూట్ నమోదు చేయాలి" అని ఆదేశించినప్పటికీ, కేవలం హెచ్చరిక బోర్డు ఏర్పాటు





చేయడం తప్ప డిస్ప్యూట్ నమోదు చేయలేదని తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టులో నడుస్తున్నట్లు రైతులు చెప్పారు. ఇటీవల 202324 సంవత్సరాలలో "భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు భూమి మీద హక్కు అని " చెప్పి, గత ప్రభుత్వం సుమారు 40 మందికి అసైన్మెంట్ హోదా కల్పించినట్లు వారు ఆరోపించారు. దీంతో ఒకవైపు పట్టాలు, మరోవైపు అసైన్మెంట్ పేరుతో రికార్డుల్లో తీవ్రమైన గందరగోళం ఏర్పడిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో తాజాగా రెవెన్యూ అధికారులు దాదాపు 50 ఎకరాల భూమిని ఒక మెగా సోలార్ కంపెనీకి అప్పగించినట్లు రైతులు వాపోయారు. తరతరాలుగా సాగు చేసుకుంటు, మామిడి చెట్లు కూడా కాపు కొచ్చిన నేపథ్యంలో భూమిని ఒక్కసారిగా కోల్పోయే పరిస్థితి రావడంతో రైతులు లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమిపై సాగు చేస్తున్న రైతులకు న్యాయం చేయకుండా, కంపెనీలకు కేటాయింపులు చేయడం అన్యాయమని వారు విమర్శించారు. ఫోర్జరీ పట్టాలపై సమగ్ర విచారణ జరిపి, అసలైన హక్కుదారులకు భూములు అప్పగించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పై అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఈ వ్యవహారంపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# యాభై ఏళ్ల కలకు మంత్రి పరిష్కారం



-ఎలిశెట్టిపెల్లికి బ్రిడ్జి గ్రీన్ సిగ్నల్
-మంత్రి సీతక్క ఆదేశాలతో కదిలిన అధికారులు..
-అంచనాలు సిద్ధం చేసి ప్రతిపాదన పంపిన అధికారులు
-వర్షాకాల కష్టాలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగు..

**-ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ఎలిశెట్టిపెల్లి గ్రామస్తుల యాభై ఏళ్ల నిరీక్షణకు ముగింపు దిశగా కీలక ముందడుగు పడింది. గ్రామం వద్ద ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలతో ఇంజనీరింగ్ శాఖ అధికారులు స్థల పరిశీలన నిర్వహించి అంచనాలు సిద్ధం చేశారు. ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపించడంతో బ్రిడ్జి మంజూరుకు మార్గం సుగమమైంది. ప్రతి వర్షాకాలంలో వాగు ఉప్పొంగడంతో గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయేవి. అత్యవసర పరిస్థితుల్లోనూ ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనేది. గ్రామస్తుల ఇబ్బందులను గుర్తించిన మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులను ఆదేశించారు. త్వరలోనే బ్రిడ్జి మంజూరుతో ప్రజల కష్టాలు తీరనున్నాయని అధికారులు తెలిపారు. బ్రిడ్జి ప్రతిపాదనతో గ్రామానికి మోక్షం లభించినట్లైందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి సీతక్క కృషిని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఎలిశెట్టిపెల్లి సహా పరిసర గ్రామాల అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలవనుంది. అని ప్రజలు ఆనంద వ్యక్తం చేశారు.

# పూలే కేంద్రంలో సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**గిరిజనుల ఐక్యతే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సంఘం లక్ష్యం.**

**మండల అధ్యక్షుడు గుగులోత్ దస్రూ నాయక్**

**కేసముద్రం, ఫిబ్రవరి 15**



సంతు సేవాలాల్ మహారాజ్ ఆశీర్వచనాలతో గిరిజనులు ఐక్యమత్యంగా ఉంటూ తమ బలాన్ని చాటాలని శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ సంఘం కేసముద్రం మండల అధ్యక్షుడు గుగులోత్ దస్రూ నాయక్ పిలుపునిచ్చారు. కేసముద్రం మున్సిపల్ పరిధిలోని పూలే సెంటర్‌లో ఆదివారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బోగ్ బండారో నిర్వహించి సేవలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుగులోత్ దస్రూ నాయక్ మాట్లాడుతూ సేవలాల్ మహారాజ్ గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆయన బోధనలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. గిరిజనుల ఐక్యతే సమాజ బలం అని స్పష్టం చేశారు. విద్య, అభివృద్ధి ద్వారానే గిరిజనులు ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. యువత సేవలాల్ మహారాజ్ ఆశయాలను అనుసరించి సమాజ సేవలో ముందుండాలని సూచించారు. సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి సంవత్సరం జయంతిని మరింత ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంగోత్ బాల, భూక్య వెంకన్న, భూక్య శ్రీనివాస్, బానోత్ భద్రు, లక్ష్మణ్, బానోత్ బాలు, బానోత్ కిషన్, బాదావత్ అమ్ము, ధరావత్ మహేందర్, వాంకుడోత్ వెంకన్న, మాలోత్ అశోక్, బాదావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మారుమ్రోగిన శివాలయాలు

**భక్తులతో కిటకిటలాడిన కాట్రపల్లి శివాలయం.**

**భక్తజన సందడితో ధన్నసరి మల్లన్న జాతర.**

**కేసముద్రం, ఫిబ్రవరి 15**



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి మల్లన్న గుట్టతో పాటు మండలంలోని కాట్రపల్లి గ్రామంలో కాకతీయుల కాలం నాటు శివాలయం, వెంకటగిరి గ్రామంలో శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయాలు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివనామ స్మరణతో శివాలయాలు మారుమ్రోగాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచి భక్తులు కుటుంబ సభ్యులతో, పిల్లాపాపలతో శివాలయాలకు తరలివచ్చి అభిషేకాలు, అర్చనలు చేస్తూ, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో శివాలయాల్లో భక్తులు కిటికీటలాడుతూ దర్శనాల కోసం బారులు తీరారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధి దన్నసరి గుట్టపై స్వయంభు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో జాతర ఉత్సవాలను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బందితో ఏర్పాట్లను చేశారు. ఈ మేరకు భక్తజనులు ఆహ్లాదకరమైన వాతావరణంతో గుట్టపై భక్తులతో దేవాలయం కిటకిట లాడింది. కాట్రపల్లి గ్రామంలోని కాకతీయలనాటి శివాలయంలో దేవాలయ అర్చకులు వరంగంటి వెంకటాచార్యులు, ధన్నసరి గుట్టపై ఆరేందల ప్రభాకరాచారి, యశ్వంత్ ఆచార్య, వెంకటగిరి గ్రామంలో కందాల ఆదర్శచార్యులు, పత్తిపాక శ్యామ్ కుమార్ వేద మంత్రోచ్ఛరణల నడుమ మహా శివుడికి రుద్రాభిషేకం, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి, తెల్లవారుజామున శివపార్వతులకు వైభవోపేతంగా కళ్యాణ మహోత్సవాలను నిర్వహించారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15,**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లతో పాటు ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు ( గ్రీవెన్స్ డే )చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. అధికారులు అందరూ ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.
ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

# ఉత్కంఠకు తెరపడనున్న కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక నేడు

**మున్సిపల్ కేంద్రంలో 144 సెక్షన్ విధింపు.**




**కేసముద్రం, ఫిబ్రవరి 15**

అందరి చూపు కేసముద్రం వైపే, ముఖ్య మంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ స్వంత మున్సిపాలిటీ కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ ఎవరనే ఉత్కంఠకు కొన్ని గంటలలో తెరపడనుంది. ఫిబ్రవరి 11న నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలలో కేసముద్రంలోని 16 వార్డులలో పోటీ చేసిన అభ్యర్థులలో అధికార కాంగ్రెస్ 8 స్థానాలు, ప్రతిపక్ష బిఆర్ఎస్ 8 స్థానాలను కైవసం చేసుకున్నాయి. ఇరు పార్టీలకు సమాన స్థానాలు రావడంతో హాంగ్ ఏర్పడింది. దీంతో తమ అభ్యర్థులను చేయి జారకుండా ఉండేందుకు గెలిచిన అభ్యర్థులను క్యాంపులకు తరలించాయి. చైర్ పర్సన్ ఎస్టీ మహిళకు రిజర్వ్ కావడంతో చైర్ పర్సన్ ఎన్నికకు కావాల్సిన స్పష్టమైన మెజారిటీ ఎవరికి లేకపోవడంతో ఎక్స్ అఫీషియో ఓట్లు కీలక కానున్నాయి. ప్రస్తుతానికి మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఎక్స్ అఫీషియో ఓటు వేయడానికి నమోదు చేసుకున్నారు. దీంతో కాంగ్రెస్ బలం 9 కి చేరుకుంది. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మున్సిపల్ పరిధిలో 144 సెక్షన్/163బిఎన్ఎస్ఎస్ విధించినట్లు కేసముద్రం సీఐ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయం వైపు ఏ వాహనానికి అనుమతి లేదని, ప్రయాణికులు బైపాస్ ద్వారా వెళ్లాలని సూచించారు. ఏ నలుగురు వ్యక్తులు ఒక దగ్గర గుమిగూడవద్దని పోలీసులు తెలిపారు. హాంగ్ లో గెలిచేది ఎవరు, చైర్ పర్సన్ పీఠాన్ని దక్కించుకునేది ఎవరు?... నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీలో ఏ పార్టీ జెండా ఎగరనుంది వేచి చూద్దాం.

# రామప్ప కు వచ్చే భక్తులకుఉచిత త్రాగునీటి కేంద్రం ప్రారంభం

**గంగిశెట్టి శ్రీనివాస్ సేవలు ఆభినందనీయం.**

**అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ**



**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15,**

మహాశివరాత్రినిపురస్కరించుకుని రామప్ప దేవాలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం కీ:శే: గంగిశెట్టి సరస్వతి జ్ఞాపకార్థం వారి కుమారుడు గంగిశెట్టి శ్రీనివాస్ దాతగా ఉచిత శుద్ధి చేయబడిన త్రాగునీటి కేంద్రాన్ని ములుగు అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా రామప్పలో ఉచిత త్రాగునీరు అందించడం గొప్ప విషయమని మహేందర్ జీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు, రామప్ప ఆలయ కమిటీ చైర్మన్ మిల్కూరి ఐలయ్య, ఈ.ఓ శ్రీనివాస్, రామప్ప ఆలయ కమిటీ సభ్యులు,గొల్లపల్లి రాజేందర్ గౌడ్,పిట్టల మధు,కోటి ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు డి.బలరాం రెడ్డి, ఎస్. రవీందర్ రెడ్డి, పి. నాగరాజు, సి హెచ్. రమేష్, ఏ. రాజు,ఎం రమేష్, ఎస్ రవీందర్,సోమనర్సయ్య,ఎన్. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ కోసం రైతన్నల 'యాప్' సోపాలు




**వెల్దండ ఫిబ్రవరి 14 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అందించే ఏరియా బస్తాల కోసం ముందస్తుగా బుకింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్మార్ట్ ఫోన్ లో ఫర్టిలైజర్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకునే విధానంపై పూర్తిస్థాయిలో అవగాహన లేని రైతన్నలు దీనివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం యూరియా బుకింగ్ చేసుకోవాలని సింగల్ విండో, వ్యవసాయ అధికారులు సమాచారం అందజేశారు. ఈ మేరకు ఆ సమయానికి అరగంట ముందు నుంచి కొంతమంది రైతులు బుకింగ్ చేసుకోవడానికి ఎదురుచూడటం ప్రారంభించారు. కానీ వెల్దండకు మంజూరైన 690 బస్తాలు వెంటనే ఒక్క నిమిషంలోపే బుకింగ్ అయిపోవడంతో రైతులు ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫర్టిలైజర్ యాప్ ద్వారా కాకుండా పాత పద్ధతిలోని యూరియా సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు.

# లంక మల్లేశ్వర స్వామి బద్వేల్ నందు వైద్య శిబిరము

**బద్వేల్ ఫిబ్రవరి 15 (పల్లె వెలుగు )**

అనగా 15/ 2/20266వ తేదీన మహాశివరాత్రి పండగ సందర్భంగా బద్వేల్ మండలం అట్లూరు మండలం సంయుక్తముగా మెడికల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో లంక మల్లేశ్వర దేవాలయం దగ్గర మరియు రెడ్డి బాయి( బేస్ క్యాంప్ ) దగ్గర వైద్య శిబిరము ఏర్పాటు చేయడమైనది ఈ శిబిరమునకు బద్వేల్ డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.మల్లేష్ అకస్మిక తనిఖీ చేయడమైనది ఇందులో భాగంగా డాక్టర్ వి.మల్లేష్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారు మాట్లాడుతూ యాత్రలకు ఇబ్బందులు లేకుండా అత్యవసరంగా వైద్యము చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మెడికల్ ఆఫీసుకు మరియు వైద్య సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడమైనది అదే విధంగా ప్రతి సిబ్బంది యాత్రికులను పట్ల మంచిగా పలకరించి వైద్యము అందించవలసిందిగా పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆరోగ్య విద్య ద్వారా యాత్రికులకు ఆరోగ్య సూత్రాలను



మరియు వేడి ఆహారము, పరిశుభ్రమైన నీళ్లు తాగలి చిరు దుకాణాల నందు ప్లాస్టిక్ కవర్ కప్పి శుభ్రంగా ఉంచుకోవాలని దేవాలయము పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని యాత్రలకు ఆరోగ్య సూత్రాలు పాటించి మీ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యాత్రికులకు సూచనలు ఇవ్వడమైనది, సుమత్ 14 సంవత్సరాలు బాలురును ఆరోగ్యం సరిగా లేకపోవడం వలన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు 108 ద్వారా రిఫర్ చేయడమైనది.ఈ కార్యక్రమం నందు డాక్టర్



వి.మల్లేష్ ఉప జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ అధికారి బద్వేల్ మరియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి రాజేష్ కుమార్ డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ హమీదా బేగం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి మురలీకృష్ణ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీస్ బి వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ రజియా సుల్తాన్ సుబ్రహ్మణ్యం విలేజ్ హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మరియు ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

# మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో శివనామస్మరణతో మారుమోగిన శ్రీ సాంబశివ సామూహిక దేవాలయం

**-ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు అలాగే ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు - కోటేశ్వర్ రావు**

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 15**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాంబశివ సామూహిక దేవాలయం శివనామ స్మరణతో మారుమోగింది. ఆదివారం శివరాత్రి కావడంతో భక్తులంతా ఉదయాన్నే స్నానమాచరించి దేవాలయాన్ని దర్శించుకోవడంతో దేవాలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులంతా ఉపవాస దీక్షలతో, భక్తి, శ్రద్ధలతో ఆ పార్వతీ-పరమేశ్వరులకు అర్చనలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. కాగా మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు, ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు-కోటేశ్వర్ రావు దంపతులు పార్వతీ పరమేశ్వరులకు హోమాన్ని నిర్వహించి..పుస్తెలు, మట్టెలు, పట్టు వస్త్రాలను తీసుకువచ్చారు. దేవాలయ అర్చకులు బైరవపట్ల వెంకటేశ్వర శర్మ శివపార్వతుల కళ్యాణాన్ని జరిపించారు. భక్తులంతా శివపార్వతుల కళ్యాణాన్ని కనులారా వీక్షించారు. అనంతరం సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు మాట్లాడుతూ. శివరాత్రి పర్వదినం గురించి ప్రజలకు వివరించారు. శివ అంటే శివుడు అని, రాత్రి అంటే పార్వతీదేవి అని, వీరిద్దరికీ వివాహమైన రాత్రే శివరాత్రి అని తెలిపారు. వీరికి పూర్వం వివాహమైన దంపతులు పురాణాలలో కనిపించరని, అందుకే పార్వతీ-పరమేశ్వరులను ఆదిదంపతులంటారన్నారు. వీరి కళ్యాణం జగత్ కళ్యాణానికి నాంది అయినది కాబట్టే శివరాత్రి విశ్వానికంతటికి పర్వదినం అయిందన్నారు. అంతేకాదు తమలో ఎవరు గొప్ప అనే విషయంలో బ్రహ్మ, విష్ణువులకు మధ్య వాగ్వాదం జరిగినప్పుడు పరమేశ్వరుడు తేజోలింగముగా ఉద్భవించి, వారికి జ్ఞానోపదేశం చేసినది కూడా ఈ శివరాత్రి నాడే..అందుకే మాఘ బహుళ చతుర్దశి తిథి నాడు అర్ధరాత్రి సమయాన్ని లింగోద్భవ కాలంగా భావించి..శివరాధనలు, శివార్చనలు చేయడం ద్వారా మనకు శివ పార్వతుల



అనుగ్రహం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా మొగుళ్ళపల్లి గ్రామ ప్రజలకు సర్పంచ్, ఉప సర్పంచ్ దంపతులు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహంతో గ్రామ ప్రజలంతా..సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో, పిల్లాపాపలతో, కలిసిమెలిసి సుఖంగా జీవించాలని వారు ఆకాంక్షించారు. మొగుళ్ళపల్లి గ్రామం సుభిక్షంగా ఉండాలని, అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్లేలా, ప్రభుత్వం నుంచి ఎక్కువ నిధులు తీసుకువచ్చేలా తమకు శక్తిని ప్రసాదించమని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ములుగు నూతన చైర్మన్ పీఠానికి ఇద్దరికీ అవకాశం

**నూతన మున్సిపాలిటీకి చైర్మన్ కావడం చరిత్రలో లిఖించడానికి వీలుంటుంది.**
**అందుకే ఆశామహులకు మధ్య పోటీ నెలకొంది.**
**కాంగ్రెస్ క్యాంపులో ఉత్కంఠ రేపుతున్న పరిణామాలు**

**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15**

స్వాతి, చంద్రకళల మధ్య పదవి పంపిణీపై ప్రచారం జోరు. బీసీ మహిళ రిజర్వేషన్‌తో కాంగ్రెస్‌లో అంతర్గత పోటీ.. రేసులో నలుగురు మహిళా కౌన్సిలర్లు మంత్రి సీతక్క వద్ద లాబీయింగ్ క్యాంపు రాజకీయాల తర్వాత సమన్వయానికి ముమ్మర ప్రయత్నాలు. రేపటి లాబీయింగ్ తో తొలి చైర్మన్ ఎవరో తేలనున్న ఉత్కంఠ. ములుగు మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక ఈ నెల 16న జరగనున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బీసీ మహిళకు రిజర్వ్ అయిన ఈ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు నలుగురు మహిళా కౌన్సిలర్లు బరిలోకి దిగడంతో పార్టీ అంతర్గతంగా పోటీ ఆసక్తికరంగా మారింది. అయితే తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇద్దరికి చైర్మన్ పదవిని రెండున్నర సంవత్సరాల చొప్పున పంచే ఫార్ములా అమల్లోకి రావచ్చన్న ప్రచారం జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారింది. మొత్తం 20 వార్డులు ఉన్న ములుగు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ 12 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ సాధించింది. బీఆర్ఎస్ ఐదు స్థానాలు, స్వతంత్రులు రెండు స్థానాలు, బీజేపీ ఒక స్థానంతో సరిపెట్టుకున్నాయి. దీంతో చైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లడం ఖాయమైంది. అయితే అదే పార్టీలో నలుగురు మహిళా కౌన్సిలర్లు పీఠం కోసం పోటీ పడటం నాయకత్వానికి సవాల్‌గా మారింది. నలుగురు మహిళా కౌన్సిలర్లు మధ్య పోటీ...చైర్మన్ రేసులో నాలుగో వార్డు నుంచి గెలిచిన గుంటోజు పావని నిరంజన్ చారి, మూడో వార్డు నుంచి విజయం సాధించిన యాసం వసంత రవికుమార్, ఆరో



వార్డు నుంచి గెలిచిన చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి, ఎనిమిదో వార్డు నుంచి ఎన్నికైన నల్లెల్ల స్వాతి భరత్ కుమార్ ప్రధానంగా ఉన్నారు. ఈ నలుగురూ తమ తమ రాజకీయ నేపథ్యం, వర్గాల మద్దతుతో మంత్రి సీతక్క వద్ద తీవ్రంగా లాబీయింగ్ చేసినట్లు సమాచారం. నల్లెల్ల స్వాతి కుటుంబానికి ప్రాంతీయంగా మంచి రాజకీయ చరిత్ర ఉండగా, గుంటోజు పావని స్వాతంత్ర్య సమరయోధుడు గుంటోజు నరసయ్య కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం ఆమెకు బలంగా మారింది. యాసం వసంత కుటుంబానికి మంత్రి సీతక్కతో సన్నిహిత సంబంధాలు ఉండగా, చంద్రకళ భర్త బిక్షపతి కూడా పార్టీకి దీర్ఘకాలంగా సేవలందిస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందారు. క్యాంపు రాజకీయాలుడ కీలక ఫార్ములా చైర్మన్ ఎంపికపై విభేదాలు తలెత్తకుండా ఉండేందుకు మంత్రి సీతక్క గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లను హైదరాబాద్‌కు తరలించి క్యాంపు నిర్వహించినట్లు తెలిసింది. రెండు రోజుల పాటు జరిగిన చర్చల అనంతరం పార్టీలో సమతుల్యతను కాపాడే విధంగా ఒక కీలక ఫార్ములా రూపుదిద్దుకున్నట్లు సమాచారం. ఈ ఫార్ములా ప్రకారం నల్లెల్ల స్వాతి భరత్ కుమార్, చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి మధ్య చైర్మన్



పదవిని రెండున్నర సంవత్సరాల చొప్పున పంచే ప్రతిపాదనకు సభ్యుల నుంచి సానుకూల స్పందన లభించినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఇద్దరికీ అవకాశం కల్పించడం ద్వారా పార్టీలో అసంతృప్తిని నివారించాలన్న వ్యూహం అమల్లోకి రావచ్చన్న చర్చ సాగుతోంది. రేపటిలో గా క్లారిటీ రావచ్చు?.. ఈ ఫార్ములా అమల్లోకి వస్తే తొలి రెండున్నర సంవత్సరాలు చైర్మన్‌గా ఎవరు బాధ్యతలు చేపడతారన్నది రేపటి ఎన్నికతో స్పష్టత రానుంది. ఒకే పదవిని ఇద్దరికి పంచే విధానం స్థానిక రాజకీయాల్లో అరుదుగా కనిపించే పరిణామంగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ అంతర్గత ఐక్యతను కాపాడేందుకు కాంగ్రెస్ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు. అయితే ఈ ఫార్ములా భవిష్యత్తులో పార్టీ రాజకీయ సమీకరణాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది కూడా ఆసక్తికరంగా మారింది. మొత్తంగా ములుగు మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరి ఖాతాలో పడుతుందన్నది రేపటి ఎన్నికతో తేలనుండగా, రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది.

# శివనామస్మరణతో మహాశివరాత్రి అభిషేకం పూజలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు







కేసముద్రం, ఫిబ్రవరి 15

:కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని కాకతీయుల శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివనామ స్మరణతో దేవాలయ అర్చకులు వరంగంటి వెంకటాచార్యుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సూరయ్య, పెద్దలు విజయపాల్ రెడ్డి, కాట్రపల్లి యువతతో కలిసి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అభిషేకం అర్చన చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొన్నేళ్లుగా ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆ మహాశివుడు, త్రినేత్రుడు ఆశీర్వాదం అందేలా తనతో పూజలు చేపించి, తనకు అండగా నిలుస్తున్న గ్రామ పెద్దలకు, యువతకు మహాశివరాత్రి శుభాకాంక్షలతో పాటు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో వీరితో పాటు గ్రామ సర్పంచ్ ఎదరబోయిన సూరయ్య, ఉప సర్పంచ్ చాగంటి యాదగిరి, రావుల విజయపాల్ రెడ్డి, సామల నర్సయ్య, చాగంటి రాము, మోడెం రాజు, కొండపల్లి రాకేష్ రెడ్డి, పలుస రాకేష్ గౌడ్, శీలం మహేష్, చీకటి ప్రశాంత్, ఎదురబోయిన సునీల్, గుడ్ల శ్రీనివాస్, బూర రాజకుమార్, మొలకల విశాల్, యశ్వంత్, సంధ్య, సందేపాక వెంకన్న, బొంత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


# మహా శివరాత్రి భక్తి, నియమం, ఆత్మశుద్ధికి ప్రతీక

-జాగరణలో జ్ఞానం ఉపవాసంలో ఉపాసన

-శివతత్త్వాన్ని స్మరించే పవిత్ర రాత్రి

(పల్లె వెలుగు దినపత్రిక):

భారత ఆధ్యాత్మిక సంప్రదాయాల్లో అత్యంత పవిత్రమైన పర్వదినాల్లో మహా శివరాత్రి ఒకటి. సంవత్సరంలో ఒక్కసారి వచ్చే ఈ రాత్రి భక్తులకు ఆత్మశుద్ధి, నియమాచరణ, ఉపాసనకు ప్రత్యేకమైన సందర్భంగా నిలుస్తుంది. శివుని ఆరాధనతో జీవనంలో సానుకూల మార్పు కోరుకునే భక్తులు ఉపవాసం, జాగరణ, అభిషేకాలు, రుద్రపఠనాలతో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. శివరాత్రి వెనుక ఉన్న పురాణ ప్రాముఖ్యత ఎంతో విశిష్టమైనది. ఈ రోజున శివుడు లింగరూపంలో అవతరించాడని విశ్వాసం. మరికొందరి నమ్మకమైతే ఈ రాత్రే శివపార్వతుల కల్యాణం జరిగిన పవిత్ర సందర్భం. ఈ విశ్వాసాలన్నీ కలిపి శివరాత్రిని అత్యంత ఆధ్యాత్మిక శక్తి నిండిన రాత్రిగా నిలబెట్టాయి. రాత్రంతా జాగరణ చేసి శివుని నామస్మరణ చేయడం ద్వారా పాపక్షయము, పుణ్యప్రాప్తి కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఉపవాసం ఈ పర్వదినంలో ముఖ్యమైన ఆచారం. శరీరాన్ని నియంత్రిస్తూ, మనసును ఆత్మలో నిలబెట్టే సాధనంగా ఉపవాసాన్ని భావిస్తారు. భక్తులు




బిల్వదళాలు, పాలు, తేనె, గంగాజలం వంటి పవిత్ర ద్రవ్యాలతో లింగాభిషేకం చేస్తారు. “ఓం నమః శివాయ” మంత్రజపంతో ఆలయాలు మార్మోగుతాయి. ఈ జపం మనసులో ప్రశాంతతను, ఆలోచనల్లో పవిత్రతను కలిగిస్తుందని నమ్మకం. శివతత్త్వం ఒక గంభీరమైన సందేశాన్ని ఇస్తుంది. శివుడు సంహారకుడు మాత్రమే కాదు, సృష్టికి ఆధారమైన శక్తి. వినయం, వైరాగ్యం, సమానత్వం ఆయన స్వభావ లక్షణాలు. గంగను జటాల్లో ధరించి, విషాన్ని కంఠంలో నిలిపి, ప్రపంచాన్ని రక్షించిన కరుణామూర్తి. శివుని జీవన తత్త్వం మనకు ఒక పాఠం చెబుతుందిఅహంకారాన్ని విడిచిపెట్టి, సాదాసీదా జీవనాన్ని స్వీకరించాలి. మహా శివరాత్రి కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాదు. ఇది ఆత్మపరిశీలనకు కూడా అవకాశం. జీవితంలో ఉన్న దోషాలను గుర్తించి, వాటిని విడిచిపెట్టి సత్యం, ధర్మం మార్గంలో నడవాలని సూచించే రోజు. కోపం, లోభం, ద్వేషం వంటి నెగెటివ్ భావాలను దూరం చేసి, ప్రేమ, కరుణ, సహనం వంటి గుణాలను అలవరచుకోవాలని ఈ పండుగ సూచిస్తుంది. దేశవ్యాప్తంగా శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోతాయి. ప్రత్యేక అలంకరణలు, రాత్రి జాగరణలు, భజనలు, పురాణ ప్రవచనాలు నిర్వహిస్తారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మహానగరాల వరకూ శివనామ స్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది. యువత కూడా ఈ రోజున ఉపవాసం పాటిస్తూ, ఆలయాలను సందర్శిస్తూ పాల్గొంటారు. మొత్తంగా మహా శివరాత్రి అనేది భక్తి పండుగ మాత్రమే కాదు. అది ఆత్మశుద్ధికి మార్గదర్శి. నియమాచరణకు ప్రతీక. జ్ఞానాన్ని వెలిగించే పవిత్ర రాత్రి. శివుని తత్త్వాన్ని మన జీవితంలో ఆచరించినప్పుడే ఈ పండుగ సార్థకం అవుతుంది. భక్తి, వినయం, కరుణతో జీవనం సాగించాలనే సందేశమే మహా శివరాత్రి అసలైన అర్థం.

# రైతన్న మెడకు కాంగ్రెస్ ‘స్మార్ట్’ ఉరితాడు

(పల్లె వెలుగు దినపత్రిక):

తెలంగాణ గడ్డపై మరోసారి విద్యుత్తు పోరాట మేఘాలు కమ్ముకుంటున్నాయి. నాడు బషీర్‌బాగ్‌లో గుర్రపు స్వారీలతో ప్రజల గొంతు నొక్కిన పాలకులు ఏమయ్యారో కాలం చెప్పింది. నేడు కేంద్రం తెచ్చిన రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్డీఎస్ఎస్) ఒప్పందంపై ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రజా కంటక కాంగ్రెస్ ప్రభుత్వం సంతకం చేయడం తెలంగాణ ఆత్మగౌరవానికి, రైతుల ప్రయోజనాలకు గొడ్డలి పెట్టు. తెలంగాణ గడ్డపై మరోసారి విద్యుత్తు పోరాట మేఘాలు కమ్ముకుంటున్నాయి. నాడు బషీర్‌బాగ్‌లో గుర్రపు స్వారీలతో ప్రజల గొంతు నొక్కిన పాలకులు ఏమయ్యారో కాలం చెప్పింది. నేడు కేంద్రం తెచ్చిన రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్డీఎస్ఎస్) ఒప్పందంపై ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రజా కంటక కాంగ్రెస్ ప్రభుత్వం సంతకం చేయడం తెలంగాణ ఆత్మగౌరవానికి, రైతుల ప్రయోజనాలకు గొడ్డలి పెట్టు. ఇది కేవలం సాంకేతిక మార్పు కాదు.. సామాన్యుడి ఇంట్లో వెలుగును ఆర్పే, కార్పొరేట్ సంస్థల ఖజానా నింపే ఒక వ్యవస్థీకృత కుట్ర. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఒత్తిళ్లు తెచ్చినా, రూ.30,000 కోట్ల నిధులు ఆశ చూపినా బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్డీఎస్ఎస్‌లో చేరడానికి నిరాకరించింది. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టడం అంటే అది రైతు మెడకు ఉరితాడు అని కేసీఆర్ భావించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో తలపడిన ఆనాటి వైఖరిని నేడు విస్మరించడం రేవంత్‌రెడ్డి సర్కార్ చేస్తున్న చారిత్రక తప్పిదం. గణంకాలతో కూడిన చేదు నిజాలు: స్మార్ట్ మీటర్ల భారం: సాధారణ మీటర్ ధర రూ.800 రూ.1000 ఉంటే, స్మార్ట్ మీటర్ పేరుతో ఒక్కో వినియోగదారుడిపై రూ.7,000 నుంచి రూ.14,000 వరకు భారం మోపుతున్నారు. రాష్ట్రంలోని 1.78 కోట్ల కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు



అంటే వేల కోట్ల రూపాయల ప్రజల సొమ్ము అదానీ, అంబానీ వంటి సంస్థల జేబుల్లోకి వెళ్తున్నది. ప్రీపెయిడ్ సంకెళ్లు: ఫోన్ రీచార్జ్ లాగా విద్యుత్తు రీచార్జ్ చేసుకుంటేనే విద్యుత్తు దీపం వెలుగుతుంది. రీచార్జ్‌లో నిమిషం ఆలస్యమైనా పేదలు, మధ్యతరగతి ప్రజలు అంధకారంలో మగ్గాల్సిందే. వ్యవసాయ రంగానికి ముప్పు: తెలంగాణలో సుమారు 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. మీటర్లు పెడితే వచ్చే 24 గంటల ఉచిత విద్యుత్తుకు గండి పడుతుంది. సబ్సిడీని నగదు బదిలీ (డీబీటీ) చేస్తామనడం కంటితుడుపు చర్యే. గ్యాస్ సబ్సిడీ లాగే ఇది కాలక్రమేణా మాయం కావడం ఖాయం. ప్రజాప్రభుత్వం తీసుకొస్తామంటూ ఎన్నికల్లో ప్రచారం చేసి గెలిచిన కాంగ్రెస్ గెలిచిన తర్వాత ప్రజల ప్రాథమిక అవసరమైన విద్యుత్తును కార్పొరేట్లకు తాకట్టు పెట్టడం వల్ల ఆ పార్టీకి క్షేత్రస్థాయిలో తీవ్ర వ్యతిరేకత తప్పదు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల్లో ఒకటైన గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు) పథకానికి కూడా ఈ స్మార్ట్ మీటర్ల ‘సర్వీస్ ఛార్జీలు’ తూట్లు పొడుస్తాయి. హెచ్చరిక: తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు. విద్యుత్తు బిల్లులు ఆందోళనలకు దారి తీస్తే, అది కాంగ్రెస్ సర్కార్ పతనానికి దారితీస్తుంది. ఇది కేవలం ఒక విధానం కాదు, నిధులు ఆశ చూపినా బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్డీఎస్ఎస్‌లో చేరడానికి నిరాకరించింది. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టడం అంటే అది రైతు మెడకు ఉరితాడు అని కేసీఆర్ భావించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో తలపడిన ఆనాటి వైఖరిని నేడు విస్మరించడం రేవంత్‌రెడ్డి సర్కార్ చేస్తున్న చారిత్రక తప్పిదం. గణంకాలతో కూడిన చేదు నిజాలు: స్మార్ట్ మీటర్ల భారం: సాధారణ మీటర్ ధర రూ.800 రూ.1000 ఉంటే, స్మార్ట్ మీటర్ పేరుతో ఒక్కో వినియోగదారుడిపై రూ.7,000 నుంచి రూ.14,000 వరకు భారం మోపుతున్నారు. రాష్ట్రంలోని 1.78 కోట్ల కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు అంటే వేల కోట్ల రూపాయల ప్రజల సొమ్ము అదానీ, అంబానీ వంటి సంస్థల జేబుల్లోకి వెళ్తున్నది. ప్రీపెయిడ్ సంకెళ్లు: ఫోన్ రీచార్జ్ లాగా విద్యుత్తు రీచార్జ్ చేసుకుంటేనే విద్యుత్తు దీపం వెలుగుతుంది. రీచార్జ్‌లో నిమిషం ఆలస్యమైనా పేదలు, మధ్యతరగతి ప్రజలు అంధకారంలో మగ్గాల్సిందే. వ్యవసాయ రంగానికి ముప్పు: తెలంగాణలో సుమారు 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. మీటర్లు పెడితే వచ్చే 24 గంటల ఉచిత విద్యుత్తుకు గండి పడుతుంది. సబ్సిడీని నగదు బదిలీ (డీబీటీ) చేస్తామనడం కంటితుడుపు చర్యే. గ్యాస్ సబ్సిడీ లాగే ఇది కాలక్రమేణా మాయం కావడం ఖాయం. ఒక జనచైతన్య ఉద్యమానికి పునాది. కాంగ్రెస్ సర్కార్ తెస్తున్న స్మార్ట్ సంస్కరణలు రైతుల పొలాల్లో చిచ్చు పెడితే, అదే చిచ్చు అధికార అహంకారాన్ని దహించక మానదు. ఇదే విషయాన్ని పాలకులు గుర్తుంచుకోవాలి.. హితవు: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆర్డీఎస్ఎస్ ఒప్పందం నుంచి తప్పుకోవాలి. మౌలిక సదుపాయాల మెరుగుదల పేరుతో ప్రజల రక్తం పిండటం మానుకోవాలి.ప్రజల సొమ్ము అదానీ, అంబానీ వంటి సంస్థల జేబుల్లోకి వెళ్తున్నది. లేనిపక్షంలో, తెలంగాణ మరోసారి విద్యుత్తు ఉద్యమానికి వేదిక కావడం ఖాయం.

# గుండాల శివాలయంలో సీఐ ప్రత్యేక పూజలు

వెల్దండ ఫిబ్రవరి 15 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక)



దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం గుండాల గ్రామంలోని శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వెల్దండ సీఐ రఘువీర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. దంపతులను అర్చకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనం అందజేశారు.

# వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు పండ్లు పంపిణీ

వాసవి క్లబ్ ,వనితా క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ

వెల్దండ ఫిబ్రవరి 15 ప్రతినిధి రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):



వెల్దండ మండలం గుండాల గ్రామంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులకు వాసవి క్లబ్, వనిత క్లబ్ అధ్యక్షులు ఆలంపల్లి అనిత కృష్ణ, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వాసవి వనిత క్లబ్ ల నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాసం అరవింద్ ,శ్రీదేవి , కోశాధికారి పూరి అనిల్ కుమార్ లక్ష్మీప్రసన్న, కమిటీ సభ్యులు బాదం జగదీశ్వర్ శశికళ, బిక్కుమాండ్ల రాజు సరిత, పూరి రమేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వీర బ్రహ్మంగారి కల్యాణోత్సవం

ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి





వెల్దండ ఫిబ్రవరి 15 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):

వెల్దండ మండల కేంద్రంలోని బ్రహ్మగిరి దేవాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం, బ్రహ్మగిరి దేవాలయ 34 వార్షికోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి రాజకీయ ప్రముఖులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారికి పవిత్ర అభిషేకం నిర్వహించి, గణపతి పూజతో కార్యక్రమాలను ప్రారంభించారు. ఉదయం 11 గంటలకు అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తం లో మాత గోవిందమాంబ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రహ్మంగారి, గోవిందమల వివాహ మహోత్సవం భక్తి , యోగమార్గంలో జరిగిన పవిత్రమైన మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కానుగుల జోగయ్య, కమిటీ సభ్యులు మిరియాల రాజయ్య, కాసోజు పాండు చారి,కృష్ణయ్య చారి, పురుషోత్తం చారి, రామాచారి , నాయకులు కాసారం వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, జంగిలి ప్రవీణ్, గుద్దేటి ప్రభాకర్, జంగిలి ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే-కసిరెడ్డి

**బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్**



**వెల్దండ ఫిబ్రవరి 15 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**



బంజారాలలో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్య దైవం సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలంలోని గిరిజన భవన్ లో జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని, బంజారాల సంస్కృతిని ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ హితబోధ చేశారన్నారు. చిన్న భిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారన్నారు. అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన మహానీయుడు సేవాలాల్ అని కొనియాడారు. మండలంలోని ఏకలవ్య మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ సుమన్ కుమార్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, గిరిజన సంఘం అధ్యక్షులు అజిత్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్, సురేందర్ రెడ్డి, డాక్టర్ శివరాం పలువురు గిరిజన సంఘం నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, వైస్ ప్రిన్సిపాల్ కోడెం భాస్కర్, ఉపాధ్యాయులు రీనా పాంచల్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

**కేసముద్రం, ఫిబ్రవరి 15**



ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడడంతో గీత కార్మికుడికి గాయాలైన ఘటన ఆదివారం కోరుకొండపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన ముంజాల కుమారస్వామి(37) కల్లుగీత వృత్తితో కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఆదివారం సాయంత్రం సుమారు 6:30 గంటల ప్రాంతంలో తాటి చెట్టు పై నుండి పడడంతో తీవ్ర గాయాలు కాగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, కోరుకొండ పల్లి గ్రామ సొసైటీ అధ్యక్షుడు మేడి ఉప్పలయ్య, మంజాల శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు మహబూబాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లారు.

## పరిషత్ ఎన్నికలకు పరీక్షల గండం

**వెల్దండ ఫిబ్రవరి 15 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**



తెలంగాణ రాష్ట్రంలో ఈనెల ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 14వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్నామని ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన విషయం తెలిసిందే.. కానీ మార్చి నెలాఖరు లోపు 15 వ ఆర్థిక సంఘం రావాల్సిన రూ. 498 కోట్ల రూపాయలు ఆగిపోనున్నాయని రాజకీయ విశ్లేషకులు రాము పకాడి అన్నారు. దీంతో ఎన్నికల పరిషత్ షెడ్యూల్ రూపొందించడం తలనొప్పిగా మారిందని, పరీక్షలు ప్రారంభం అవ్వక ముందే అంటే ఫిబ్రవరి 25వ తేదీకి ముందే పరిషత్ ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం వుంది అంటున్నారు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు రాము పకాడి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## వెల్దండలో గుట్కా సురులు-నిషేధం విధించినా గుప్పుమంటుంది

**. మండల కేంద్రంలో విస్తరిస్తున్న వ్యాపారం**

**వెల్దండ ఫిబ్రవరి 15 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక):**




వెల్దండ మండల కేంద్రంలో గుట్కా నిషేధం ముసుగులో గుట్కా సురులు చెలరేగిపోతున్నారు. సరిహద్దులు దాటిన వ్యాపారం మండలం లోని అన్ని ప్రాంతాలకు చేరవేస్తుంది. అడ్డొచ్చిన నోర్లను నోట్ల కట్టలతో మూయిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గుట్కా వ్యాపారం 3 గుట్కా,ఆరు అంబర్ ప్యాకెట్లు అన్నట్లు విరాజిల్లుతూ , వ్యాపారులు అధిక ధరలకు విక్రయించి కోట్లు గడిస్తున్నారు. దీంతో నిండు జీవితాలు బలైపోతున్నాయని అధికారులు తక్షణమే స్పందించి గుట్కాను నివారించాలని మేధావులు, విద్యావంతులు, యువకులు కోరుతున్నారు.

# తొలి స్వాతంత్ర్య వేడుకల్లో గాంధీజీ ఎందుకు పాల్గొనలేదు

**(పల్లె వెలుగు దినపత్రిక):**

అది 1947 ఆగస్టు 15.. ఎన్నో ఏండ్ల బానిస బతుకుల నుంచి విముక్తి లభించిన రోజు. ఆనాడు రాజధాని ఢిల్లీ సహా దేశమంతటా ప్రజలు సంబురాలు జరుపుకుంటున్నారు. కానీ స్వరాజ్య స్థాపన కోసం తుదివరకు అహింసను ఆయుధంగా చేసుకుని పోరాడిన మహాత్మా గాంధీ మాత్రం ఢిల్లీలో లేరు. ఢిల్లీకి దూరంగా కలకత్తా వెళ్లారు. ఏండ్ల బానిస బతుకుల నుంచి విముక్తి లభించిన రోజు. ఆనాడు రాజధాని ఢిల్లీ సహా దేశమంతటా ప్రజలు సంబురాలు జరుపుకుంటున్నారు. జవహార్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ సహా చాలామంది స్వతంత్ర్య సమరయోధులు, ప్రజలు ఢిల్లీ నగరానికి చేరుకుని సంబురాలు చేసుకుంటున్నారు. కానీ స్వరాజ్య స్థాపన కోసం తుదివరకు అహింసను ఆయుధంగా చేసుకుని పోరాడిన మహాత్మా గాంధీ మాత్రం ఢిల్లీలో లేరు. ఢిల్లీకి దూరంగా కలకత్తా వెళ్లారు. అక్కడ కూడా సంబురాల్లో పాల్గొనలేదు. రోజంతా ఉపవాసం చేస్తూ మౌనదీక్ష పూనారు. ఎన్నో ఏండ్లుగా కలలు కన్న స్వరాజ్యం వచ్చిన రోజునే భారతదేశం రెండు ముక్కలైంది. మత ప్రాతిపాదికన భారత్, పాకిస్థాన్‌గా విడిపోయింది. ఆ సమయంలో హిందూ, ముస్లింల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఒకరిపై మరొకరు దాడులు చేసుకున్నారు. దీంతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందనే ఆనందం కంటే కూడా.. దేశం రెండుగా చీలిపోయిందనే బాధే గాంధీజీలో ఎక్కువగా ఉండిపోయింది. అదే సమయంలో బెంగాల్‌లో గొడవలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని తెలిసి బాపూజీ కలత చెందారు. వెంటనే కలకత్తా బయలుదేరి వెళ్లారు. బెంగాల్‌లో శాంతి నెలకొంటే దేశవ్యాప్తంగా హిందూ, ముస్లింల మధ్య వివాదాలు సద్దుమణుగుతాయన్నది గాంధీజీ నమ్మకం. అందుకే 1947 ఆగస్టు 9న ఆయన కలకత్తాకు వెళ్లారు. బంగ్లాదేశ్‌లో ఉన్న నౌకాలి ప్రాంతంలో ఎక్కువగా మత ఘర్షణలు జరుగుతున్నాయని తెలిసి.. అక్కడికి కూడా వెళ్లాలని గాంధీ అనుకున్నారు. కానీ చాలామంది అడ్డుతగిలి ఆయన్ను బంగ్లాదేశ్‌లోకి వెళ్లనివ్వలేదు. దీంతో మియాబగన్ సమీపంలో ఉన్న హైదరీ మంజిల్‌లో బాపూజీ బస చేశారు. కానీ అప్పటికే గాంధీజీపై ముస్లింల నుంచి వ్యతిరేకత మొదలైంది. ముస్లిం వ్యతిరేకి గాంధీ గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో ముస్లింలు ఆందోళనలు చేశారు. అయినా గాంధీ వెనక్కి తగ్గలేదు. రోజురోజుకీ ఆందోళనలు ఎక్కువైపోతుండటంతో.. వాటిని ఆపేందుకు ఆగస్టు 13 ఘర్షణల్లో చురుగ్గా పాల్గొంటున్న వారితో మాట్లాడేందుకు ప్రయత్నించారు. ఇరువర్గాల వారితో భేటీ అయి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కానీ వాళ్లెవరూ గాంధీ మాటలను వినేందుకు సుముఖంగా లేరు. కానీ గాంధీజీ మాత్రం తన ప్రయత్నాన్ని విడిచిపెట్టలేదు. శాంతియుతంగా వారితో చర్చలు జరుపుతూ నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే ఆగస్టు 15వ తేదీన గాంధీజీ 24 గంటల పాటు ఉపవాసం ఉండి ప్రార్థనలు చేశారు. మౌనంగా ఉంటూ చరఖా తిప్పుతూ గడిపేశారు. ఆ తర్వాత కొద్దిరోజుల్లోనే వివాదం మొత్తం సద్దుమణిగింది. మత ఘర్షణలు తగ్గుముఖం పట్టాయి. ఇదంతా గమనించిన లార్డ్ మౌంట్ బాటెన్.. పంజాబ్‌లో 55 వేల మంది సైనికులను పెట్టి కూడా ఆందోళనలను ఆపలేకపోయాం.. కానీ బెంగాల్‌లో మాత్రం ఒకే



ఒక వ్యక్తి వీటిని నిలవరించాడని పేర్కొనడం విశేషం. కలకత్తాలో శాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నించి సఫలీకృతుడైన గాంధీజీని అభినందించేందుకు సి. రాజగోపాలాచారి అక్కడికి వెళ్లారు. అయితే ప్రజలు ఒక్కటిగా లేనప్పుడు ఈ స్వాతంత్ర్యం తనకు ఆనందం ఇవ్వలేదని ఆ సందర్భంగా రాజగోపాలాచారితో గాంధీ చెప్పాడు. హిందూ, ముస్లింలు మళ్లీ కలిసి ఉంటే తప్ప నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు కాదని ఆయన పేర్కొన్నాడు. కలకత్తా తర్వాత భారత్, పాకిస్థాన్‌లోని హిందూ, ముస్లింల మధ్య శాంతిని నెలకొల్పాలని గాంధీ ప్రయత్నించాడు. ముస్లిం వ్యతిరేకి గాంధీ గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో ముస్లింలు ఆందోళనలు చేశారు. అయినా గాంధీ వెనక్కి తగ్గలేదు. రోజురోజుకీ ఆందోళనలు ఎక్కువైపోతుండటంతో.. వాటిని ఆపేందుకు ఆగస్టు 13 ఘర్షణల్లో చురుగ్గా పాల్గొంటున్న వారితో మాట్లాడేందుకు ప్రయత్నించారు. ఇరువర్గాల వారితో భేటీ అయి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కానీ వాళ్లెవరూ గాంధీ మాటలను వినేందుకు సుముఖంగా లేరు.ఈ ప్రయత్నంలో ఉండగానే గాంధీని గాడ్సే హత్య చేశాడు.

# ఖగోళంలో ఏం జరుగుతోంది-వందేండ్ల క్రితం కనిపించిన ప్లానెట్

**(పల్లె వెలుగు దినపత్రిక):**

9 ఏమైపోయింది? ఈ నేల నాది, ఈ ఇల్లు నాది అనుకునే భావనల నుంచి కాస్త బయటకు వచ్చి... చీకటివేళ ఆకసాన్ని చూస్తే, పలకరిస్తున్నట్టుగా మిణుకుమిణుకుమనే తారలు. వాటి మధ్య సొట్టబుగ్గలతో జాబిలి, ఆ జాబిలికి కాస్త దూరంగా స్థిరంగా కాంతిని ప్రతిఫలించే గ్రహాలు. ఈ నేల నాది, ఈ ఇల్లు నాది అనుకునే భావనల నుంచి కాస్త బయటకు వచ్చిఽ చీకటివేళ ఆకసాన్ని చూస్తే, పలకరిస్తున్నట్టుగా మిణుకుమిణుకుమనే తారలు. వాటి మధ్య సొట్టబుగ్గలతో జాబిలి, ఆ జాబిలికి కాస్త దూరంగా స్థిరంగా కాంతిని ప్రతిఫలించే గ్రహాలు. ఇప్పుడంటే నేల మీద పరుగులు పెరిగి, నింగి వంక చూసే తీరిక, ఓపిక ఉండటం లేదు కానీఽ ఒకప్పుడు ఆకాశం వంక చూడటం, గ్రహగతులను గమనించడం చాలామందికి తెలిసిన విద్యగానే ఉండేది. అలా చూస్తూనే గ్రహాలను, నక్షత్రాలను వేర్వేరుగా గుర్తించారు. మన సౌరకుటుంబంలో ఉన్న బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు, గురుడు, శని గ్రహాలను కేవలం కంటి చూపుతోనే కనిపెట్టారు అంటే ఆశ్చర్యంగా ఉండ వచ్చు. యురేనస్, నెప్ట్యూన్, ప్లూటోలను మాత్రమే టెలిస్కోప్ సాయంతో కనుగొన్నారు. వాటిలో ప్లూటో.. గ్రహం హోదాను కోల్పోయాక నవగ్రహాలు కాస్తా అష్టగ్రహ కూటమిగా మిగిలిపోయాయి. కథ ఇక్కడితో ఆగలేదు. నెప్ట్యూన్ ఆవల ఓ భారీ గ్రహం ఉందనే వార్తలు ఆసక్తి కలిగిస్తున్నాయి. ఆ గ్రహపు స్థితిగతుల మీద కచ్చితమైన సమాచారం లేకపోయినాఽ దాని ఉనికి మీద మాత్రం సందేహాలు వీడిపోతున్నాయి. అంతరిక్షంలో ఏం జరుగుతున్నదో, ఆకాశంలో ఎక్కడ ఏముందో తెలుసుకునేందుకు ఇప్పుడు సవాలక్ష మార్గాలున్నాయి. కానీ ఒకప్పుడు కేవలం కంటిచూపు, మస్తిష్కంలో సాగే విశ్లేషణలు, తాళపత్రాల మీద లెక్కలే ఆధారంగా ఉండేవి. టెలిస్కోప్ వచ్చాక, ఆవిష్కరణల వేగం పుంజుకుంది. హాన్స్ లిపర్షే అనే డచ్ అద్దాల వ్యాపారి, 1608లో టెలిస్కోప్‌ను కనుగొన్నాడు. దాన్ని గెలీలియో ఖగోళ పరిశోధనకు అనువుగా మార్చాడు. అయినా ఓ కొత్త గ్రహాన్ని కనుగొనడానికి దాదాపు రెండు శతాబ్దాలు పట్టింది. విలియమ్ హర్షల్ అనే శాస్త్రవేత్త 1781లో యురేనస్ గ్రహాన్ని కనిపెట్టాడు. దాంతోపాటే కొన్నివేల ఖగోళ పదార్థాలనీ కనిపెట్టాడు హర్షల్. అప్పటిదాకా ఆరు గ్రహాల జాబితానే వల్లె వేస్తున్న పిల్లలు యురేనస్ పేరును బట్టీపట్టసాగారు. సౌర కుటుంబంలోకి కొత్తగా చేరిన ఈ యురేనస్‌ను గమనించేందుకు ఖగోళ శాస్త్రవేత్తలంతా తమ టెలిస్కోప్‌లను ఆ దిశగా ఎక్కుపెట్టారు. అయితే దాని భ్రమణాన్ని పరిశీలించినవారికి ఏదో తేడా కనిపించింది. దాని ఆవల ఉన్న మరో వస్తువేదో యురేనస్ గతిని ప్రభావితం చేస్తున్నట్టు అనిపించింది. ఆ లెక్కల ఆధారంగా యురేనస్ అవతల గమనించినప్పుడు నెప్ట్యూన్ బయటపడింది. గ్రహాల జాబితా పెరిగింది. నెప్ట్యూన్ తర్వాత కూడా మరో గ్రహం ఉంది అనే అనుమానానికి కూడా ఈ సిద్ధాంతమే కారణం. నెప్ట్యూన్ గతిని మరో గ్రహమేదో ప్రభావితం చేస్తున్నది అనుకున్నప్పుడు



అది ప్లూటో ఏమో అనుకున్నారు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని తర్వాత అర్థమైపోవడంతో మరో గ్రహం కోసం అన్వేషిస్తున్నారు. పేరు లేని గ్రహం కోసం వందేండ్ల క్రితమే లోవెల్ అనే శాస్త్రవేత్త నెప్ట్యూన్ ఆవలి గ్రహానికి, ప్లానెట్ ఞ అని పేరు పెట్టాడు. అమెరికాకు చెందిన ఈ లోవెల్ చిత్రమైన మనిషి. రచయిత, వ్యాపారవేత్త, గణిత శాస్త్రవేత్త అయిన లోవెల్ కుజగ్రహం మీద కనిపించే చారలను ఆనకట్టలుగా భావించాడు. ఆధునిక నాగరికతకు చెందినవారు అక్కడ ఉంటూ, ఆ ఆనకట్టలను నిర్మించారని నమ్మాడు. తన నమ్మకాన్ని ప్రచారం చేస్తూ ఏకంగా మూడు పుస్తకాలు రాశాడు. నెప్ట్యూన్ ఆవల ఓ మార్మిక గ్రహం ఉందనీ, దాని పేరు ప్లానెట్ ఎక్స్ అనీ చెప్పుకొచ్చాడు. లోవెల్ మాటల్ని ఎవరూ ఖాతరు చేయలేదు కానీ, ప్లానెట్ ఎక్స్ అన్న పేరు మాత్రం స్థిరపడిపోయింది. తర్వాత కాలంలో దీని గురించి విస్తృతమైన పరిశోధనలు చేసిన బ్రౌన్, బెటిజిన్ అనే శాస్త్రవేత్తలు ఈ గ్రహానికి పెర్త్యుబర్, జార్జ్ లాంటి రకరకాల పేర్లు సూచించారు. నెప్ట్యూన్ ఆవల ఉన్న ఖగోళ వస్తువులన్నిటినీ కూడా ట్రాన్స్ నెప్ట్యూనియన్ ఆబ్జెక్ట్స్ పేరుతో పిలుస్తున్నారు. వాటిలో ఈ గ్రహమూ ఒకటి. ఖగోళంలో ఓ వస్తువు ఉనికిని స్పష్టంగా నిరూపించేంతవరకు దానికి పేరు పెట్టేందుకు అంతర్జాతీయ ఖగోళ సమాఖ్య ఒప్పుకోదు. కాబట్టి ఈ గ్రహానికి ఇంతవరకు ఏ పేరూ స్థిరపడలేదు. ప్రస్తుతానికి ప్లానెట్ 9 పేరుతో శాస్త్రవేత్తలు దీని గురించిన సమాచారాన్ని పంచుకుంటున్నారు. ప్లానెట్ 9 ఎలా ఆవిర్భవించింది. ప్లానెట్ 9 ఎలా ఏర్పడింది అనే విషయం మీద అనేక సిద్ధాంతాలు ప్రచారంలో ఉన్నాయి. 1 ఓ అంచనా ప్రకారం మొదట్లో ఈ గ్రహం గురుడు, శని లాంటి భారీ గ్రహాలకు దగ్గర్లో ఉండేది. వాటి గురుత్వాకర్షణ శక్తి వల్ల ఏ ఇతర గ్రహం కూడా, ఆ మార్గంలోకి రాకుండా ఉంటాయి. అలా ప్లానెట్ 9, క్రమంగా పెద్ద గ్రహాల నుంచి తప్పుకొని, దూరంగా వెళ్లిపోయిందని అంటారు. 2 మరో సిద్ధాంతం ప్రకారం ప్లానెట్ 9, ఇతర నక్షత్రానికి చెందిన గ్రహం. కానీ సూర్యుడి ఆకర్షణ వల్ల, మన సౌర కుటుంబంలోకి వచ్చి చేరింది. 3 వాయువులు, ధూళికణాల కలయికతో అక్కడికక్కడే ఈ గ్రహం ఏర్పడిందని మరో ఊహ. 4 సౌర కుటుంబం ఏర్పడే సమయంలో ఇతర గ్రహాల్లాగానే ఈ ప్లానెట్ 9 ఏర్పడిందనీ, అయితే ఓ గ్రహంగా రూపాంతరం చెందకుండానే అసంపూర్ణంగా మిగిలిపోయిందనీ ఇంకో మాట. వలయంలో కలవరం సౌర కుటుంబంలో గ్రహాలన్నీ ఏర్పడిపోయాక మిగిలిన శకలాలన్నీ ఒక వలయంలా ఏర్పడి తిరుగుతున్నాయి. వాటిని కనుగొన్న శాస్త్రవేత్త పేరుమీదుగా, దానికి క్యైపర్ బెల్ట్ అని పేరు పెట్టారు. వీటిలో కొన్ని రాతితో, కొన్ని లోహాలతో, మరికొన్ని గడ్డకట్టిన వాయువులతో ఉంటాయి. యురేనస్ గ్రహాన్నీ, అలాగే క్యైపర్ బెల్టులో ఉన్న సెడ్నా లాంటి పదార్థాలను ఒక భారీ గ్రహమేదో ప్రభావితం చేస్తున్నదని గ్రహించారు. ఓ 11 ఖగోళ పదార్థాలు ఒకే దిశలో, ఒకే వేగంతో కదులుతుండటం ఈ సిద్ధాంతానికి బలాన్నిచ్చింది. కాలిఫోర్నియాకు చెందిన మైక్ బ్రౌన్, కాన్‌స్టాంటిన్ బెటిజిన్ ఈ గ్రహపు పరిణామాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం చేశారు. మన భూమి కంటే ఈ గ్రహం 5–6 రెట్లు బరువుగా ఉంటుందని, 2–4 రెట్లు అధిక పరిమాణంతో ఉండవచ్చనీ తేల్చారు. అది మొదలు ఎంతోమంది శాస్త్రవేత్తలు ఈ గ్రహం గురించి మరిన్ని వివరాలను ఊహిస్తున్నారు. వీటి విషయంలో వేర్వేరు శాస్త్రవేత్తల లెక్కలు వేర్వేరుగా ఉన్నాయి కానీ ఊహ కోసం ఓసారి వాటిలో ముఖ్యమైనవాటిని చూద్దాం.(ఈ గ్రహం, సూర్యుడి చుట్టూ తిరిగేందుకు పది నుంచి 20 వేల సంవత్సరాలు పడుతుందని ఓ అంచనా. భూమి నుంచి సూర్యుడికి మధ్య ఉన్న దూరాన్ని ఆస్ట్రనామికల్ యూనిట్‌గా (ూఖ) పేర్కొంటారు. ఖగోళ దూరాలను ఈ ూఖ లెక్కతో పోలుస్తారు. మన భూమి నుంచి ఈ తొమ్మిదో గ్రహం 400–800 ూఖ ల దూరంలో ఉందని అంటున్నారు. భూమి లాగానే ఈ తొమ్మిదో గ్రహం కూడా సూర్యుడి చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతున్నది. రాతి చుట్టూ గడ్డకట్టుకున్న మంచుతో ఈ గ్రహం కప్పబడి ఉందని ఊహిస్తున్నారు. అతుకుల వెతుకులాట. సాంకేతికత ఇంతలా అభివృద్ధి చెందిన సమయంలో ఓ పెద్ద గ్రహం మన కళ్లు కప్పి తిరగడం ఆశ్చర్యంగా ఉండవచ్చు. కానీ ఈ అనంత విశ్వంలో మన ఉనికి పిపీలికమే అని చెప్పేందుకు, ఈ గ్రహాన్ని కనిపెట్టలేకపోవడమే ఓ పెద్ద ఉదాహరణ. నెప్ట్యూన్‌కు సూర్యుడికి మధ్య ఎంత దూరం ఉందోఽ నెప్ట్యూన్ నుంచి అంతకు 13–26 రెట్ల దూరంలో ఈ తొమ్మిదో గ్రహం ఉంది. అల్లంత దూరంలో ఉన్న గ్రహం నుంచి ప్రతిఫలించే కాంతి చాలా చాలా తక్కువగా ఉంటుంది. ప్లూటో కంటే 600 రెట్లు కాంతిహీనంగా ఈ గ్రహం ఉంటుందని అనుమానం. పైగా ఇది సూర్యుని చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతుంది ప్లానెట్ 9 ఎలా ఏర్పడింది అనే విషయం మీద అనేక సిద్ధాంతాలు ప్రచారంలో ఉన్నాయి. 1 ఓ అంచనా ప్రకారం మొదట్లో ఈ గ్రహం గురుడు, శని లాంటి భారీ గ్రహాలకు దగ్గర్లో ఉండేది. అయినా ఓ కొత్త గ్రహాన్ని కనుగొనడానికి దాదాపు రెండు శతాబ్దాలు వాటి గురుత్వాకర్షణ శక్తి వల్ల ఏ ఇతర గ్రహం కూడా, ఆ మార్గంలోకి రాకుండా ఉంటాయి. కాబట్టి, బాగా దూరంగా వెళ్లినప్పుడు దాన్ని కనిపెట్టడం కష్టం! అయినా పట్టు విడవకుండా వేర్వేరు మార్గాలలో ప్లానెట్ 9 ఉనికిని కనిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

# ఎకరం స్థలంలో -మధ్యన ఫామ్‌హౌస్

పల్లె వెలుగు దినపత్రిక

స్థలం పెద్దగా ఉన్నప్పుడు ముఖ్యంగా ఫామ్‌హౌస్ కడుతున్నప్పుడు స్థలం మధ్యలో కట్టడం తప్పుకాదు. కానీ, ఇంటి నాభిని కాస్త వెనక్కి తీసుకొని.. స్థలం నాభి (సెంటర్ పాయింట్) ఫామ్‌హౌస్‌లోకి వచ్చేలా చక్కని నక్ష చేసి కడితే, గొప్ప ప్రయోజనాలు ఉంటాయి. స్థలం పెద్దగా ఉన్నప్పుడు ముఖ్యంగా ఫామ్‌హౌస్ కడుతున్నప్పుడు స్థలం మధ్యలో కట్టడం తప్పుకాదు. కానీ, ఇంటి నాభిని కాస్త వెనక్కి తీసుకొని.. స్థలం నాభి (సెంటర్ పాయింట్) ఫామ్‌హౌస్‌లోకి వచ్చేలా చక్కని నక్ష చేసి కడితే, గొప్ప ప్రయోజనాలు ఉంటాయి. అలాగని భూమిలో సెల్లార్ తీసి మాత్రం కట్టవద్దు. మంచి వాస్తుతో ఇంటి మధ్య ఖాళీ స్థలం (బ్రహ్మ స్థానం) పెట్టి, ఫామ్‌హౌస్ రూపొందించాలి. తద్వారా చాలా గొప్ప ఇల్లు (శక్తి గృహం) నిర్మితమవుతుంది. ఇల్లు నిర్మాణానికి, పడమర హద్దుకు ఉండే ఖాళీ కన్నా.. కనీసం మూడు అడుగులు హెచ్చుగా తూర్పు ఖాళీ ఉండేలా చూడాలి. దక్షిణం ఖాళీ తప్పకుండా తక్కువ ఉండి.. ఉత్తరం వైపు రెండు రెట్లు ఎక్కువగా ఖాళీ పెంచి ఇంటి రచన చేయాలి. ఇలా శాస్త్ర సూచనలతో ఎకరం స్థలంలో గొప్ప ప్రకృతి భవనం కట్టుకోవచ్చు. అది ఆనంద స్థానం అవుతుంది. ఇంటి కింద సెల్లారులో పెద్ద నీటిట్యాంక్ పెట్టొచ్చా? మాది కార్ వాషింగ్ సెంటర్. బి. శ్రీమాధవి, కొడంగల్ ఇంటికి వ్యాపారపరంగా నీటిట్యాంక్ కట్టాలంటే చాలా స్థలం అవసరం. అందుకు తగిన స్థలం తూర్పు ఉత్తరంలో దొరకనప్పుడు, ఇంటి కింద తూర్పు భాగం లేదా ఉత్తరం భాగంలో



పెట్టుకోవాలి. తూర్పులో ఉత్తరంలో ఎంతో కొంత స్థలం వదిలి ఉంటాం కాబట్టి, ఆ స్థలాన్ని కలుపుకొని కూడా ఉత్తరం మధ్యలో లేదా తూర్పు మధ్యలో ఉన్న స్థలం మేరకు నీటిసంపు నిర్మించుకోవచ్చు. అయితే, నిర్మాణం కింద పెద్ద సంపు తీసినప్పుడు పిల్లర్ల ఫుటింగ్స్‌కు తగలకుండా, వాటి కిందికి నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఫుటింగ్ చుట్టూ సిమెంట్ దిమ్మె అదనంగా కట్టి, అసలు నిర్మాణానికి ఉత్తరోత్రా ఇబ్బంది రాకుండా నీటిసంపు నిర్మాణం చేయాలి. దానిని వ్యాపారపరంగా వాడుకోవచ్చు. దోషం లేదు. వాస్తు ఉండి, నోటరీతో కట్టిన ఇంటిని కొనవచ్చా? వి. ఎన్. మురళి, ఖాజీపేట ఇంటిని వాస్తుకు కట్టడంతోపాటు అది లీగల్‌గా ఉండటం.. మున్సిపల్ పర్మిషన్‌తో నిర్మితమవడం కూడా అవసరమే! మనిషికి మంచితనంతోపాటు చదువు కూడా ఎంత అవసరమో.. ఇదీ అంతే! చాలాచోట్ల అనుమతులు లేని ఇళ్లు అమ్ముతుంటారు. తరువాత పర్మిషన్ దొరుకుతుందని నచ్చజెప్పే ప్రయత్నం చేస్తుంటారు. కానీ, రోజురోజుకూ పరిస్థితులు మారుతున్నాయి. చట్టాలు పకడ్బందీగా అమలు అవుతున్నాయి. ఇంటికి పర్మిషన్ లేకుంటే, స్థిరాస్తి విలువలు పెరుగవు. బ్యాంకులు లోన్లు ఇవ్వవు. ముఖ్యంగా ఇలాంటి ఇండ్లు వాస్తుకు ఉంటాయి అని చెబుతారు కానీ, సరైన విధంగా సెట్ బ్యాక్‌లు (ఇంటి చుట్టూ ఖాళీ స్థలం) ఉండవు. కార్ పార్కింగ్ కోసం ఈశాన్యం తెంపుచేసి, పిల్లర్‌ను పక్కకు జరిపేస్తుంటారు. ఏది ఏమైనా.. ప్రభుత్వ అనుమతితోపాటు వాస్తు అమరిక ఉన్న ఇండ్లనే కొనాలి. ఇంటి ముందు పెండ్లి జరుపుకోవచ్చా? అలా జరుపుకొంటే..పెండ్లి మండపం ఎలా వేయాలి? డి. అజయ్, చిట్లాం. ఒకప్పుడు ఇండ్ల ముందే పెండ్లిళ్లు జరిగేవి. జరగాలి కూడా. కష్టం లేకపోతే చాలు.. మనిషి ఎంత ఖర్చయినా తట్టుకుంటాడు. దేన్నయినా భరిస్తాడు. సంప్రదాయాన్ని కూడా విస్మరిస్తాడు. శుభకార్యాలు మన గృహ ప్రాంగణంలో, అదీ మనింటి గుమ్మం ముందు జరుపడం ఓ వరం. ఇప్పటికీ పల్లెటూళ్లలో చాలావరకు అది రోడ్డయినా సరే.. చక్కని పందిరి వేసి, ఉన్నంతలో వివాహ కార్యాన్ని జరుపుకొంటారు. పెండ్లి మండపాన్ని ఎప్పుడూ తూర్పు లేదా ఉత్తరం ముఖంగా ఉండేలా, నాలుగు స్తంభాలతో కొబ్బరి ఆకులతో అందంగా నిర్మించాలి. సోమ బుధ గురువారాలలో అశ్వనీ పునర్వసు హస్త మొదలైన నక్షత్రాల శుభవేళల్లో పందిళ్లు వేయాలి. వధువు చేతి మూర లెక్కలతో ఎనిమిది ^ ఎనిమిది లేదా పన్నెండు ^ పన్నెండు కొలతలతో చతురస్రంగా మండపం నిర్మించాలి.

# అక్బర్ నిర్మించిన ఈ శివాలయం తెలుసా

పల్లె వెలుగు దినపత్రిక

శివుణ్ని మనం లింగరూపంలో అర్చిస్తాం. సాధారణంగా గుళ్లలో చుట్టూ పానవట్టంతో నిలువుగా ఉండే లింగాకారంలో పరమేశ్వరుడు దర్శనమిస్తాడు. అయితే, ఇందుకు భిన్నంగా నేలకు సమాంతరంగా... అంటే అడ్డంగా ఉండే శివలింగం పంజాబ్ రాష్ట్రం కలానౌర్‌లో ఉంది. అక్బర్ నిర్మించిన ఈ శివాలయం గురించి తెలుసా! శివుణ్ని మనం లింగరూపంలో అర్చిస్తాం. సాధారణంగా గుళ్లలో చుట్టూ పానవట్టంతో నిలువుగా ఉండే లింగాకారంలో పరమేశ్వరుడు దర్శనమిస్తాడు. అయితే, ఇందుకు భిన్నంగా నేలకు సమాంతరంగాడ అంటే అడ్డంగా ఉండే శివలింగం పంజాబ్ రాష్ట్రం కలానౌర్‌లో ఉంది. కాశీ అంతటి విశిష్టత కలిగిన క్షేత్రంగా పరిఢవిల్లుతున్న ఈ ఆధ్యాత్మిక కేంద్రానికి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి శయన శివుడి ఆశీస్సులు పొందుతుంటారు. భగవంతుడిని మనం విభిన్న నామాలతో పిలుస్తాం. భిన్న రూపాల్లో అర్చిస్తాం. భక్త సులభుడైన శివుడిని మాత్రం లింగ రూపంలోనే పూజించడం అనాదిగా వస్తున్న ఆచారం. ఆకృతులు, పరిమాణాలు, రంగుల్లో తేడా మినహాయిస్తే ఎక్కడైనా శివలింగం అంటే పానవట్టంతో కలిసి నిలువుగా ఉన్న లింగరూపమే. పంజాబ్‌లోని గుర్‌దాస్‌పూర్ దగ్గరి కలానౌర్‌లోని మహాకాళేశ్వరుడు మాత్రం భక్తులకు వైవిధ్యమైన రూపంలో దర్శనమిస్తాడు. అక్కడ శివలింగం పెద్ద పరిమాణంలో అడ్డంగా ఉంటుంది. పానవట్టం ఇక్కడ మనకు ప్రత్యేకంగా ఏమీ కనిపించదు. జ్యోతిర్లింగాలతో పాటు శివుడి ఆవాసం కైలాస పర్వతం, కాశీ తర్వాత అంత ప్రాధాన్యం ఉన్న క్షేత్రంగా దీనికి పేరుంది. కలలో కనిపించి..కలానౌర్ ప్రాంతం మొఘల్ చక్రవర్తి అక్బర్ రాజ్యంలో ఉండేది. ఆయన మొఘల్ చక్రవర్తిగా పట్టాభిషేకం జరుపుకొన్నది కూడా ఇక్కడే. 1556లో ఒకసారి ఈ పరిసరాల్లో గుర్రాలను కట్టేసి గుడారాలు వేసి సైనికులు తిరుగుతున్నారట. అప్పుడది సాదాగా బీడు భూమిలా ఉండేది. అయితే, ప్రస్తుతం శివలింగం వెలసిన స్థలం మీదుగా వెళ్లిన గుర్రాలు నడవలేకపోయాయట. అప్పటిదాకా బాగున్నవి ఉన్నట్టుండి ఎందుకు కుంటుతున్నాయో సైనికులకు అర్థం కాలేదు. చాలా గుర్రాల పరిస్థితి ఇదే విధంగా అవడంతో వాళ్లు వాటిని గమనించారు. ఒక



ప్రాంతం మీదుగా నడిచిన వాటికే ఇలా జరగడం చూసి రాజుకు ఆ విషయాన్ని తెలియజేశారు. అక్బర్ కూడా తన గుర్రంతో వచ్చాడు. వాళ్లు చెప్పింది విని, తన అశ్వాన్ని అటు వైపుగా దౌడు తీయించాడు. రాజు గుర్రం కూడా ఈ చోటుకు రాగానే కదలలేని స్థితికి చేరుకుంది. దీంతో అక్కడ ఏముందో చూడమంటూ తవ్వకాలు జరిపించాడు. అక్కడ అడ్డంగా ఉన్న ఒక పెద్ద రాయి కనిపించింది. ఇంతలో రాత్రి అవడంతో మరుసటి రోజు దాన్ని తీసి, మరింత తవ్వి చూడాలనుకున్నారట. ఆ రాత్రి అక్బర్ కలలో ఒక దివ్యవాణి వినిపించిందట. ఇక్కడ శివుడు వెలిసి ఉన్నాడనీ, తవ్వకాలు ఆపేసి, ఇదే ప్రాంతంలో గుడి నిర్మించమని ఆదేశించిందట. దీంతో అక్బర్ ఇక్కడ ఆలయాన్ని నిర్మింపజేశాడని స్థానికులు చెబుతారు. అక్బర్ తర్వాత మొఘల్ చక్రవర్తులు ఈ శివాలయాన్ని ఆక్రమించి, మసీదుగా మార్చారు. కొన్నేండ్ల తర్వాత ఈ చోటుకు రాజా రంజిత్ సింగ్ కుమారుడు ఖడఖ్ సింగ్ వచ్చినప్పుడు ఆయన కలలో శివుడు కనిపించి ఆలయ పునరుద్ధరణకు ఆదేశించాడట. ఇప్పుడున్న భవ్య మందిరం అలా నిర్మించినదే. పురాణ కథ.. ఈ ఆలయం వెనుక చరిత్ర మాత్రమే కాదు, పురాణ గాథ కూడా ఉన్నది. పూర్వం గణాధిపత్యం కోసం పరమేశ్వరుడి కుమారులైన గణపతి, కుమారస్వామి ఇద్దరూ నేనంటే నేనని పోటీపడ్డారట. అప్పుడు అలిగిన కుమారస్వామి ఈ ప్రాంతంలో వచ్చి బస చేశాడట. ఆయన్ను సముదాయించడానికి దేవతలంతా ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో వాళ్లు శివుడికి విషయాన్ని చేరవేశారట. అప్పుడు ఏకంగా మహేశ్వరుడే ఇక్కడికి వచ్చి, బిడ్డను అనునయించాడట. అలా మహాశివుడు అడుగిడిన ఈ చోట ఇప్పటి ఆలయం వెలసిందని స్థల పురాణం చెబుతున్నది. మహాకాళేశ్వరుడిగా కలానౌర్‌లో శివయ్య పూజలందుకుంటున్నాడు. భక్తులు ఇక్కడి శివుడికి వెండి నాగపడగలు కానుకగా సమర్పిస్తుంటారు. ఆలయంలో అమ్మవారితోపాటు గణపతిని కూడా దర్శించుకోవచ్చు. మహాశివరాత్రితోపాటు ప్రత్యేకమైన మాసాల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకుని అభిషేకం, అర్చనలు చేస్తారు.చాలా గుర్రాల పరిస్థితి ఇదే విధంగా అవడంతో వాళ్లు వాటిని గమనించారు. ఒక ప్రాంతం మీదుగా నడిచిన వాటికే ఇలా జరగడం చూసి రాజుకు ఆ విషయాన్ని తెలియజేశారు. అక్బర్ కూడా తన గుర్రంతో వచ్చాడు. వాళ్లు చెప్పింది విని, తన అశ్వాన్ని అటు వైపుగా దౌడు తీయించాడు. రాజు గుర్రం కూడా ఈ చోటుకు రాగానే కదలలేని స్థితికి చేరుకుంది. దీంతో అక్కడ ఏముందో చూడమంటూ తవ్వకాలు జరిపించాడు. అక్కడ అడ్డంగా ఉన్న ఒక పెద్ద రాయి కనిపించింది. ఇంతలో రాత్రి అవడంతో మరుసటి రోజు దాన్ని తీసి, మరింత తవ్వి చూడాలనుకున్నారట. ఆ రాత్రి అక్బర్ కలలో ఒక దివ్యవాణి వినిపించిందట. ఇక్కడ శివుడు వెలిసి ఉన్నాడనీ, తవ్వకాలు ఆపేసి, ఇదే ప్రాంతంలో గుడి నిర్మించమని ఆదేశించిందట. దీంతో అక్బర్ ఇక్కడ ఆలయాన్ని నిర్మింపజేశాడని స్థానికులు చెబుతారు. అక్బర్ తర్వాత మొఘల్ చక్రవర్తులు ఈ శివాలయాన్ని ఆక్రమించి, మసీదుగా మార్చారు. కొన్నేండ్ల తర్వాత ఈ చోటుకు రాజా రంజిత్ సింగ్ కుమారుడు ఖడఖ్ సింగ్ వచ్చినప్పుడు ఆయన కలలో శివుడు కనిపించి ఆలయ పునరుద్ధరణకు ఆదేశించాడట. ఇప్పుడున్న భవ్య మందిరం అలా నిర్మించినదే. పురాణ కథ.. ఈ ఆలయం వెనుక చరిత్ర మాత్రమే కాదు, పురాణ గాథ కూడా ఉన్నది. పూర్వం గణాధిపత్యం కోసం పరమేశ్వరుడి కుమారులైన గణపతి, కుమారస్వామి ఇద్దరూ నేనంటే నేనని పోటీపడ్డారట. అప్పుడు అలిగిన కుమారస్వామి ఈ ప్రాంతంలో వచ్చి బస చేశాడట. ఆయన్ను సముదాయించడానికి దేవతలంతా ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో వాళ్లు శివుడికి విషయాన్ని చేరవేశారట. అప్పుడు ఏకంగా మహేశ్వరుడే ఇక్కడికి వచ్చి, బిడ్డను అనునయించాడట. నిండు మనసుతో ఏది మొక్కినా శివయ్య నెరవేరుస్తాడని నమ్ముతారు.

# పాలేరు రిజర్వాయర్‌లో కారు బోల్తా -యూట్యూబర్ బొగ్గుల శ్రీను మృతి



కూసుమంచి, ఫిబ్రవరి 14 పల్లె వెలుగు దినపత్రిక

ఖమ్మం జిల్లా కూసుమంచి మండల పరిధిలోని పాలేరు రిజర్వాయర్‌లో శనివారం కారు బోల్తా పడి ఒకరు మృతిచెందిన ఘటన చోటుచేసుకున్నది. మృతుడు కర్నూలు జిల్లా నందికొట్కూర్‌కు చెందిన బొగ్గుల శ్రీను (47)గా పోలీసులు గుర్తించారు. శ్రీను హైదరాబాద్‌లో నివాసం ఉంటూ యూ ట్యూబర్‌గా పనిచేస్తున్నాడు. అనేక సంచలనాలకు నెలవుగా మారిన యూట్యూబ్ చానల్‌కు చెందిన శ్రీను కారులో శవంలా కనిపించడంతో పోలీసులు పలు కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నారు. శ్రీనుతో చదువుకున్న వేణుమాధవరెడ్డికి చెందిన కారుగా గుర్తించారు. 50 సంవత్సరాల వయసు గల వ్యక్తి కారు బోల్తాపడిన వెంటనే దానినుంచి బయటకు దూకి పరారీ అయినట్టు మత్స్యకారులు చెబుతుండటం గమనార్హం. కారులో నుంచి ఒక వ్యక్తి దూకి పారిపోవటం, శ్రీను తలకు దెబ్బలు తగిలి కారులో మృతిచెంది ఉండటాన్ని చూస్తే ఎవరైనా చంపివేసి ప్రమాదంగా చిత్రీకరిస్తున్నారా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్సై నాగరాజు కేసును దర్యాప్తు చేస్తున్నారు. శ్రీను మృతదేహాన్ని నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

# మహాశివరాత్రి సందర్భంగా వైరాలో శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనం

-సతీసమేతంగా పూజల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి

-సుభిక్ష తెలంగాణ కోసం పరమశివుడికి ప్రార్థనలు

-భక్తుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఏర్పాట్లు

పల్లె వెలుగు దినపత్రిక



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సతీసమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలని పరమశివుడిని ప్రార్థించినట్లు చెప్పారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శివాలయాలకు వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులకు తాగునీరు, భద్రత, పారిశుద్ధ్య ఏర్పాట్లు సమకూర్చినట్లు వెల్లడించారు. పండుగను శాంతి, సామరస్యాలతో జరుపుకోవాలని ప్రజలను కోరారు. భక్తి భావంతో నిర్వహించే ఈ పర్వదినం సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు.

# పానగల్ సోమేశ్వరాలయాల్లో మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు

-మహాశివరాత్రి సందర్భంగా పట్టు వస్త్రాల సమర్పణ

-చారిత్రాత్మక ఆలయాల వైభవంపై మంత్రి వ్యాఖ్యలు

-యునెస్కో గుర్తింపుకు కృషి చేస్తామని హామీ

పల్లె వెలుగు దినపత్రిక



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని చారిత్రాత్మక పానగల్ పచ్చల సోమేశ్వరాలయం, ఛాయా సోమేశ్వరాలయం దేవాలయాల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఆశీస్సులు తీసుకున్నారు. వందల ఏళ్ల చరిత్రను సాక్షిగా నిలబెట్టుకున్న ఈ ప్రాచీన ఆలయాలు తెలంగాణ సంస్కృతి, శిల్పకళ వైభవానికి ప్రతీకలని మంత్రి పేర్కొన్నారు. 1112వ శతాబ్దాలకు చెందిన ఈ దేవాలయాల్లో అద్భుతమైన శిల్ప సంపద ఉట్టిపడుతుందని తెలిపారు. ముఖ్యంగా ఛాయా సోమేశ్వరాలయం గర్భగుడిలో ఎల్లప్పుడూ ఒకే విధంగా కనిపించే నీడ విశేష ఆకర్షణగా నిలుస్తోందని చెప్పారు. ఈ ఆలయాలను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని మంత్రి వెల్లడించారు. యునెస్కో గుర్తింపు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. పర్యాటక అభివృద్ధితో స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది. శాంతి, భక్తి భావాలతో పండుగను జరుపుకోవాలని మంత్రి కోరుతూ హర హర మహాదేవ అంటూ తన సందేశాన్ని ముగించారు.

# కొత్తగూడెంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

-మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి ఐదుగురు స్వతంత్ర కార్పొరేటర్లు

-సిపిఎం మద్దతుతో 28కి చేరిన కాంగ్రెస్ బలం

-మేయర్ పదవిని చెరి రెండున్నర సంవత్సరాల చొప్పున పంచుకునే ఒప్పందం



పల్లె వెలుగు దినపత్రిక

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఐదుగురు స్వతంత్ర కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ పరిణామంతో కార్పొరేషన్‌లో అధికార సమీకరణాలు కీలక మలుపు తిరిగాయి. సిపిఎం మద్దతుతో కలిపి కాంగ్రెస్ బలం 28కి చేరినట్లు సమాచారం. ఈ మార్పుతో కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం బలపడినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. స్థానిక రాజకీయాల్లో ఈ పరిణామం చర్చనీయాంశమైంది. మేయర్ పదవిని చెరి రెండున్నర సంవత్సరాల చొప్పున పంచుకునేలా సిపిఐకాంగ్రెస్ మధ్య ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది. ఈ అవగాహనతో కార్పొరేషన్ పరిపాలనలో స్థిరత్వం తీసుకురావాలనే ఉద్దేశం ఉన్నట్లు పార్టీ నాయకులు చెబుతున్నారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో జరిగిన ఈ పరిణామం జిల్లా రాజకీయాల్లో ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. రానున్న రోజుల్లో అధికార మార్పిడి, మేయర్ ఎన్నికల ప్రక్రియపై స్పష్టత వచ్చే అవకాశముంది.

# ఈ ఆలయంలో పరమేశ్వరుడి దర్శనం కావాలంటే పాక్కుంటూ వెళ్లాల్సిందే

పల్లె వెలుగు దినపత్రిక

పెద్ద రాతిగుండు కింద పరమశివుడు లింగమూర్తి రూపంలో స్వయంభువుగా వెలిశాడు. సాధారణంగా ఏ దేవాలయంలోనైనా దేవుడిని చేతులు జోడించి భక్తిశ్రద్ధలతో దర్శించుకుం టాం. కానీ, ఈ పరమేశ్వరుడిని దర్శించుకోవాలంటే బోర్లాపడుకుని పాకుకుంటూ వెళ్లాలి. పెద్ద రాతిగుండు కింద పరమశివుడు లింగమూర్తి రూపంలో స్వయంభువుగా వెలిశాడు. సాధారణంగా ఏ దేవాలయంలోనైనా దేవుడిని చేతులు జోడించి భక్తిశ్రద్ధలతో దర్శించుకుం టాం. కానీ, ఈ పరమేశ్వరుడిని దర్శించుకోవాలంటే బోర్లాపడుకుని పాకుకుంటూ వెళ్లాలి. ఇది మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి సమీపంలో కొలువైన పరమేశ్వరుడి విశిష్టత. కొన్నేండ్ల క్రితం రెండు పెద్ద రాళ్ల మధ్యలో లింగమూర్తి ఉం డేది. భూమికి రాతిగుండుకు మధ్య పెద్దగా గ్యాప్ లేకపోవడంతో పాకుకుంటూ వెళ్లేందుకు కూడా అవకాశం ఉండేదికాదు. కాలక్రమంలో లింగమూర్తిపై ఉన్న రాతిగుండు కరిగి కొద్దిగా సంధు ఏర్పడింది. ఇది పరమేశ్వరుడి మహిమేనని భక్తుల ప్రగాఢ నమ్మకం.వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి సమీపంలో 163వ నంబర్ (హైదరాబాద్–బీజాపూర్) జాతీయ రహదారికి పక్కన కిలోమీటర్ దూరంలో ఎత్తైన గుట్టపై పరమేశ్వరాలయం ఉన్నది. పూర్వకాలంలో ఇక్క డ పెద్ద రాతిగుండు కింద స్వయంభువుగా లింగమూర్తి రూపంలో పరమేశ్వరుడు వెలిశాడ ని స్థానికులు చెబుతుంటారు. అప్పట్లో భక్తులు లింగమూర్తికి పూజలు చేయాలంటే బోర్లాపడుకుని.. పాకుకుంటూ వెళ్లాల్సి వచ్చేదని.. ఏటేటే రాతిగుండు కొద్దికొద్దిగా కరుగుతుండటంతో భక్తులు వెళ్లేం దుకు అవకాశం ఏర్పడిందని.. ప్రస్తుతం కొద్దిగా వంగి వెళ్లి పూజలు చేస్తున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. 1995లో ఆలయ నిర్మాణం దాతల సహకారంతో స్థానికులు 1995లో పరమేశ్వరాలయాన్ని నిర్మించారు. ఆలయ ప్రాంగణంలోనే ఆంజనేయస్వామి గుడి కూడా ఉన్నది. తర్వాత కొంతమంది భక్తులు ఆలయ ప్రాంగణంలోనే సాయిబాబా, భ్రమరాంబ అమ్మవారి ఆలయాలను నిర్మించడంతోపాటు నవగ్రహాలు, ధ్వజ స్తంభాన్ని కూడా ప్రతిష్ఠించారు. బోరువేసి భక్తులకు



మంచినీరు, విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. అంతేకాకుండా జాతీయ రహదారి నుంచి ఆలయం వరకు మట్టి రోడ్డును నిర్మించారు. ప్రతి ఏటా కార్తిక, మాఘ మాసాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. మహా శివరాత్రిని భక్తులు ఘనంగా జరుపుకొంటారు. ఏటా ఉగాది తర్వాత వచ్చే పౌర్ణమినాడు పరమేశ్వరుడి జాతరను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామి వారి కల్యాణాన్ని నిర్వహిస్తారు. ప్రతి ఏడాది ఈ ఆలయంలో 60 నుంచి 70 వరకు వివాహాలు జరుగుతాయి. ఆహ్లాదకర వాతావరణం. పరమేశ్వరాలయం ఎత్తైన గుట్టపైన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్నది. చుట్టూ పచ్చని పొలాలు, చెరువులు, కుంటలు కనువిందు చేస్తాయి. పూర్వకాలంలో ఈ గుట్టపై మునులు తపస్సు చేసినట్లుగా స్థానికులు చెబుతుంటారు. ఆలయానికి ఇలా వెళ్లాలి. ఈ ఆలయం నాగిరెడ్డిపల్లి గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారికి పక్కన ఉన్నది. హైదరాబాద్, పరిగి నుంచి యాద్గిర్, సేడం, గుల్బర్గా, కొడంగల్, కోస్గి, నారాయణపేట వెళ్లే బస్సుల్లో ఎక్కితే ఆలయానికి సమీపంలోనే దిగి చేరుకోవచ్చు. స్వామివారి మహిమే.. నేను గత 30 ఏండ్లుగా ఈ ఆలయాన్ని చూస్తున్నా. అప్పట్లో రాతిగుండు కింద ఉన్న లింగమూర్తిని దర్శించుకుని.. పూజలు చేసేందుకు వీలు ఉండేది కాదు. రానురాను రాతి గుండు కరుగుతున్నది. ఇప్పుడు సులభంగా వంగి వెళ్లి అభిషేకం, పూజలు చేస్తు న్నాం. పరమేశ్వరుడి మహిమేనని భక్తుల ప్రగాఢ నమ్మకం.వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి సమీపంలో 163వ నంబర్ (హైదరాబాద్–బీజాపూర్) జాతీయ రహదారికి పక్కన కిలోమీటర్ దూరంలో ఎత్తైన గుట్టపై పరమేశ్వరాలయం ఉన్నది. పూర్వకాలంలో ఇక్క డ పెద్ద రాతిగుండు కింద స్వయంభువుగా లింగమూర్తి రూపంలో పరమేశ్వరుడు వెలిశాడ ని స్థానికులు చెబుతుంటారు. అప్పట్లో భక్తులు లింగమూర్తికి పూజలు చేయాలంటే బోర్లాపడుకుని.. పాకుకుంటూ వెళ్లాల్సి వచ్చేదని.. ఏటేటే రాతిగుండు కొద్దికొద్దిగా కరుగుతుండటంతో భక్తులు వెళ్లేం దుకు అవకాశం ఏర్పడిందని.. ప్రస్తుతం కొద్దిగా వంగి వెళ్లి పూజలు చేస్తున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. 1995లో ఆలయ నిర్మాణం దాతల సహకారంతో స్థానికులు 1995లో పరమేశ్వరాలయాన్ని నిర్మించారు. ఆలయ ప్రాంగణంలోనే ఆంజనేయస్వామి గుడి కూడా ఉన్నది. తర్వాత కొంతమంది భక్తులు ఆలయ ప్రాంగణంలోనే సాయిబాబా, భ్రమరాంబ అమ్మవారి ఆలయాలను నిర్మించడంతోపాటు నవగ్రహాలు, ధ్వజ స్తంభాన్ని కూడా ప్రతిష్ఠించారు. బోరువేసి భక్తులకు మంచినీరు, విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. అంతేకాకుండా జాతీయ రహదారి నుంచి ఆలయం వరకు మట్టి రోడ్డును నిర్మించారు. ప్రతి ఏటా కార్తిక, మాఘ మాసాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. మహా శివరాత్రిని భక్తులు ఘనంగా జరుపుకొంటారు. ఏటా ఉగాది తర్వాత వచ్చే పౌర్ణమినాడు పరమేశ్వరుడి జాతరను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామి వారి కల్యాణాన్ని నిర్వహిస్తారు. ప్రతి ఏడాది ఈ ఆలయంలో 60 నుంచి 70 వరకు వివాహాలు జరుగుతాయి. ఆహ్లాదకర వాతావరణం. పరమేశ్వరాలయం ఎత్తైన గుట్టపైన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్నది. చుట్టూ పచ్చని పొలాలు, చెరువులు, కుంటలు కనువిందు చేస్తాయి. పూర్వకాలంలో ఈ గుట్టపై మునులు తపస్సు చేసినట్లుగా స్థానికులు చెబుతుంటారు. ఆలయానికి ఇలా వెళ్లాలి. ఈ ఆలయం నాగిరెడ్డిపల్లి గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారికి పక్కన ఉన్నది. హైదరాబాద్, పరిగి నుంచి యాద్గిర్, సేడం, గుల్బర్గా, కొడంగల్, కోస్గి, నారాయణపేట వెళ్లే బస్సుల్లో ఎక్కితే ఆలయానికి సమీపంలోనే దిగి చేరుకోవచ్చు. స్వామివారి మహిమే.

# అపురూపాయ నమశ్శివాయ పరమేశ్వరుడి రూపం విచిత్రం





పల్లె వెలుగు దినపత్రిక

విభూతి ధరిస్తాడు. గజచర్మం చుట్టుకుంటాడు. విష సర్పాలు ఆయనకు హారాలు. సగం మిగిలిన నెలవంక ఆయన శిరస్సున అలంకారం. ఉవ్వెత్తున ఎగసిపడే కెరటాలతో దూకే గంగను నెత్తిన పెట్టుకున్నాడు. పరమేశ్వరుడి రూపం విచిత్రం. విభూతి ధరిస్తాడు. గజచర్మం చుట్టుకుంటాడు. విష సర్పాలు ఆయనకు హారాలు. సగం మిగిలిన నెలవంక ఆయన శిరస్సున అలంకారం. ఉవ్వెత్తున ఎగసిపడే కెరటాలతో దూకే గంగను నెత్తిన పెట్టుకున్నాడు. వయసుడిగిన వృషభం.. వాహనం. మెడలో కపాలమాల. చేతిలో త్రిశూలం. ఏమిటీ చిత్రవిచిత్రమైన ఆహార్యం. మామూలు కండ్లతో చూస్తే శివయ్య లీల ఓ పిచ్చి జంగమదేవర తీరు. అదే కండ్లు మూసుకుని మనసు తెరచి చూస్తే అనంతమైన శివ వైభవం సాక్షాత్కరిస్తుంది. ఆ స్వామి ఆకారం, ఆహార్యం అన్నిటా అంతులేని ఆధ్యాత్మిక భావనలు వెల్లివిరుస్తాయి. జ్ఞాన త్రిశూలం. త్రిశూలం అంటే మూడు కొనలు కలిగినదని అర్థం. ఇవి సత్త్వ, రజో, తమో గుణాలకు ప్రతీకలు. ఆ మూడుకొనలు పిడి దగ్గర కలుసుకుంటాయి. త్రిగుణాల ఏకత్వానికిది సంకేతం. యోగపరంగా చూస్తే త్రిశూలంలోని మూడుకొనలు మానవ శరీరంలోని ఇడ, పింగళ, సుషుమ్న నాడులకు సంకేతాలు. ఈ మూడు నాడులు శిరస్సులో ఉండే జ్ఞానకేంద్రం దగ్గర కలుస్తాయి. ఇదే త్రివేణీ సంగమం. త్రిగుణాల ఏకత్వాన్ని ప్రకటించే చోటును పట్టుకున్న పరమేశ్వరుడు 'నేనీ త్రిగుణాలకు అతీతుడను' అనే సత్యాన్ని ప్రకటిస్తాడు. డమరుకం మోగ.. శివుడి చేతిలోని డమరుకం కేవలం వాద్యం మాత్రమే కాదు. తత్వ చింతనకు అదొక వేదిక. మనం రాస్తున్న అక్షరాలకు శివయ్య చేతిలోని డమరుకమే ఉత్పత్తి స్థానమని శాస్త్రాలు చెబుతున్నాయి. శివుడు తాండవం చేస్తూ.. చివరిగా తన డమరుకాన్ని మోగించాడట. ఆ సమయంలో 14 రకాలైన ధ్వనులు వెలువడ్డాయి. సనకాది మహర్షులు వీటిని గ్రహించారు. ఈ విధంగానే భాషాశాస్త్రం ఆవిర్భవించిందని శాస్త్ర వచనం. చంద్రశేఖర.. శివుడి సిగ మీద నెలవంక వెన్నెల వెలుగులీనుతూ కనిపిస్తుంది. అలా అర్ధ చంద్రుడిని ధరించటమే శివుడి ఔదార్యాన్ని ప్రకటిస్తుంది. దక్షప్రజాపతి అల్లుడైన చంద్రుడు తన 27 మంది భార్యల్లోనూ రోహిణి అంటేనే ఎంతో ప్రేమగా ఉండేవాడు. ఇది సహించలేని ఇతర భార్యలు తండ్రి అయిన దక్షుడికి భర్తపై ఫిర్యాదు చేస్తారు. దక్షుడు కోపంతో అల్లుడైన చంద్రుడిని శపిస్తాడు. ఆ శాపం పోగొట్టుకునే క్రమంలో శివుడి అనుగ్రహం పొందిన చంద్రుడు.. ఫాలనేత్రడి సిగ మీద అలంకారంగా నిలిచాడు. అప్పటి నుంచి శివుడు చంద్రశేఖరుడయ్యాడు. నాగభూషణ.. పరమేశ్వరుణ్ని చూడగానే ఆయన మెడలో ఆభరణంగా వెలుగుతున్న వాసుకి కనిపిస్తుంది. సర్పరాజు వాసుకి తపస్సు చేసి శివుణ్ని మెప్పించి ఆయనకు కంఠహారంగా మారాడు. నిరంతరం స్వామిసేవలో తరిస్తుంటాడు. తల్లి కద్రువ శాపానికి భీతిల్లిన వాసుకి మహాశివుడి కోసం తపస్సు చేస్తాడు. శివుడు ప్రత్యక్షమై వాసుకికి మృత్యుభయం లేకుండా చూసేందుకు తన మెడలో నాగాభరణంగా చేసుకుంటాడు. సర్పాన్ని మెడలో ఆభరణంగా ధరించినవాడు కాబట్టి పరమేశ్వరుడు నాగాభరణుడు, నాగభూషణుడు అయ్యాడు. త్రిలోచనాయ..(పరమేశ్వరుణ్ని చూడగానే అందరినీ ఆకర్షించేది ఆయన మూడో నేత్రం. నుదుటి భాగంలో నేత్రాన్ని ఉంచుకున్న కారణంగా శివయ్య త్రినేత్రుడయ్యాడు. సాధారణ భాషలో మూడోకన్ను అంటారు. ఈ త్రినేత్రం సాధారణ కన్నులా కనిపిస్తున్నప్పటికీ.. ఇది చూసేందుకు ఉపయోగించేది కాదు. ఇది జ్ఞాన నేత్రం. సకల ద్వంద్వాలకు అతీతమైన స్థితిని ఈ నేత్రం ప్రకటిస్తుంది. ఇది ఆజ్ఞాచక్రానికి స్థానం. నందివాహనాయ. శివుడి వాహనం నంది. కేవలం వాహనం మాత్రమే కాదుఢ భక్తులకు శివయ్యకు మధ్య వారధి కూడా బసవయ్యే. ఆలయానికి వచ్చిన భక్తులు నంది కొమ్ముల ద్వారా శివలింగాన్ని దర్శనం చేసుకుంటారు. నంది ధర్మానికి ప్రతీక. ఎంతో ప్రేమగా ఉండేవాడు. ఇది సహించలేని ఇతర భార్యలు తండ్రి అయిన దక్షుడికి భర్తపై ఫిర్యాదు చేస్తారు. దక్షుడు కోపంతో అల్లుడైన చంద్రుడిని శపిస్తాడు. ఆ శాపం పోగొట్టుకునే క్రమంలో శివుడి అనుగ్రహం పొందిన చంద్రుడు.. శివుడు తాండవం చేస్తూ.. చివరిగా తన డమరుకాన్ని మోగించాడట.ఫాలనేత్రడి సిగ మీద అలంకారంగా నిలిచాడు. అలా అర్ధ చంద్రుడిని ధరించటమే శివుడి ఔదార్యాన్ని ప్రకటిస్తుంది. అప్పటి నుంచి శివుడు చంద్రశేఖరుడయ్యాడు. నాగభూషణ.. పరమేశ్వరుణ్ని చూడగానే ఆయన మెడలో ఆభరణంగా వెలుగుతున్న వాసుకి కనిపిస్తుంది. సర్పరాజు వాసుకి తపస్సు చేసి శివుణ్ని మెప్పించి ఆయనకు కంఠహారంగా మారాడు. నిరంతరం స్వామిసేవలో తరిస్తుంటాడు. తల్లి కద్రువ శాపానికి భీతిల్లిన వాసుకి మహాశివుడి కోసం తపస్సు చేస్తాడు. శివుడు ప్రత్యక్షమై వాసుకికి మృత్యుభయం లేకుండా చూసేందుకు తన మెడలో నాగాభరణంగా చేసుకుంటాడు. శివుడు ఎక్కడ కొలువుంటే అక్కడ నంది ఉంటాడు. నంది లేని శివాలయం ఉండదు. అంటే శివుడు ఎక్కడ ఉంటాడో అక్కడ ధర్మం కొలువై ఉంటుందని అర్థం.

# బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ యూకే ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ జయంతి




బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ యూకే విభాగం ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 278వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ యూకే విభాగం ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 278వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. బంజారా బిడ్డ తరుణ్ లూనావత్ ప్రసంగిస్తూ.. సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజ అభ్యున్నతి కోసం చేసిన కృషి, పోరాటాలు, సామాజిక చైతన్యానికి చేసిన సేవలను వివరించారు. సమాజంలో సమానత్వం, ధార్మికత, సేవాభావం వంటి విలువలను ఆయన బోధించిన తీరు నేటి తరానికి ఆదర్శప్రాయమని తరుణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన బీఆర్ఎస్ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ యూకే అధ్యక్షులు ప్రసంగిస్తూ, గౌరవనీయులైన చంద్రశేఖర్ రావు నాయకత్వంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమాజంలోని ప్రతి వర్గాన్నీ సమానంగా చూడటం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సహా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా బంజారా సమాజానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 278 వ జయంతిని నిర్వహించడం గర్వకారణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులు హరి గౌడ్ నవాపేట్, సత్యమూర్తి చిలుముల, రవి కుమార్ రేటినేని, మాజీ అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి, కార్యదర్శి ఐటీ, మీడియా & పీఆర్ రవి ప్రదీప్ పులుసు, ముఖ్య సభ్యులు అబ్దుల్ ఖుదూస్, ఇమ్రాన్, హరీష రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుక బంజారా సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ యూకే కట్టుబడి ఉందని నిర్వాహకులు తెలిపారు.

# పాపిరెడ్డిపాలెంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం



పాపిరెడ్డిపాళెం వాస్తవ్యులు కీ.శే. కోడూరు వెంకటరమణారెడ్డి శాంతమ్మల స్మృత్యర్థం గా సామాన్యుల కంటి వెలుగు కోసం మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ప్రపంచ ప్రఖ్యాత శంకర నేత్రాలయ సంస్థ, శాంతావసంతా ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం ఫిబ్రవరి 15 నుంచి 23వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు జరగనుంది. పాపిరెడ్డిపాలెం వాస్తవ్యులు కీ.శే. కోడూరు వెంకటరమణారెడ్డి శాంతమ్మల స్మృత్యర్థం గా సామాన్యుల కంటి వెలుగు కోసం మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ప్రపంచ ప్రఖ్యాత శంకర నేత్రాలయ సంస్థ, శాంతావసంతా ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం ఫిబ్రవరి 15 నుంచి 23వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు జరగనుంది. స్వగ్రామ ప్రజల కోసం ప్రత్యేక సేవలు.. శాంతా బయోటెక్నిక్ వస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ కోడూరు ఈశ్వర ప్రసాద్ రెడ్డి, వసంత దంపతులు తమ స్వగ్రామం పాపిరెడ్డిపాళెంతో పాటు పరిసర గ్రామ ప్రజల కంటి ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఈ బృహత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చెన్నైలోని శంకర నేత్రాలయ కంటి వైద్యశాల, హైదరాబాద్‌కు చెందిన శాంతావసంతా ట్రస్టు సంయుక్తంగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నాయి. ఇస్కపాళెంలో శిబిరం ఏర్పాటు. పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండలం ఇస్కపాళెం గ్రామంలోని ప్రభుత్వ బీసీ హాస్టల్ ప్రాంగణంలో శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు సుమారు 3 వేల మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనుండగా, చివరి ఐదు రోజులు అవసరమైన వారికి ఉచితంగా కంటి పొర శస్త్రచికిత్సలు చేస్తారు. రోగులకు అవసరమైన మందులు, కంటి అద్దాలు కూడా ఉచితంగానే అందజేయనున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు భోజన, వసతి సదుపాయాలు కల్పించనున్నారు. శిబిరం ముఖ్య ఉద్దేశాలు. అత్యాధునిక పరికరాలతో కూడిన మొబైల్ వాహనాల ద్వారా గ్రామాల వద్దకే వెళ్లి ఉచిత కంటి పరీక్షలు. కంటి పొరలుగా నిర్ధారణ అయిన వారికి అదే శిబిరంలో ఉచిత శస్త్రచికిత్స. అవసరమైన లెన్స్‌లను ఎలాంటి ఖర్చు లేకుండా అమరిక. మధుమేహం వల్ల కలిగే కంటి సమస్యలపై (డయాబెటిక్ రెటినోపతి) ప్రత్యేక అవగాహన.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com